ప్రజాశక్తి
శనివారం 16 డిసెంబర్ 2023 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వార్తలు లోపలి పేజీల్లో

గుంటూరు సమ్మె శిబిరంలో మద్దతుగా మాట్లాడుతున్న ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి

నరసరావుపేటలో మాట్లాడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ

అదే హోరు..సమ్మె పోరు..

నాలుగో రోజుకు అంగన్వాడీల సమ్మె - బహుముఖ రూపాల్లో నిరసనలు - పలు పార్టీలు, సంఘాల మద్దతు - వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలుకు హామీ ఇచ్చేదాక సమ్మె కొనసాగుతుందన్న నాయకులు

అమరావతిలో అంగన్వాడీ కేంద్రం తాళాన్ని పగలగొట్టిస్తున్న తహశీల్దార్

తాళాలు ధ్వంసం..

దగ్గరుండి పగలగొట్టించిన అధికారులు - పలు కేంద్రాల్లో సరుకులు స్వాధీనం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా విలేకర్లు

సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు సమ్మె చేస్తున్న నేపథ్యంలో కేంద్రాలను తాళలు పగలగొట్టయినా తెరవాలని ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో శుక్రవారం పల్నాడు జిల్లాలోని పలుచోట్ల కేంద్రాలను సచివాలయ, ఇతర శాఖల సిబ్బంది తెరిపించారు. పలుగులు, రాడ్ కట్టర్లను తెప్పించి తాళాలను పగలగొట్టించడం, కోయించడం వంటి చర్యలకు పాల్పడ్డారు. ఇందులో భాగంగా వినుకొండ పట్టణంలోని పలు కేంద్రాల తాళాలను అధికారులు, సచివాలయ ఉద్యోగులు పగలగొట్టించారు. బొల్లాపల్లి మండలం రేమిడిచర్ల, గుమ్మనంపాడు, మేళ్లవాగు, రావులాపురం అంగన్వాడి కేంద్రాల తాళాలను పీడీ బి.అరుణ దగ్గరుండి పగలగొట్టించి లోపలికి వెళ్లారు. వినుకొండ పట్టణంలో పీడీతోపాటు మున్సిపల్ కమిషనర్ వెంకయ్య, సూపర్వైజర్లు, సచివాలయ ఉద్యోగులు సమక్షంలో పోలేరమ్మ గుడి సెంటర్ వద్ద 77వ కేంద్రం, విద్యానగర్లోని 83వ కేంద్రానికి తాళాలు బద్దలు కొట్టించారు. ఆయా సెంటర్లోని రికార్డులు, పౌష్టిక ఆహారం, కోడిగుడ్లు, పాల

▶ 2లో

ఉత్సాహంగా కోడిపోరు

ప్రజాశక్తి - కారంపూడి

పౌరుషానికి ప్రతీక కారంపూడి వీరాచార ఉత్సవాలని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పల్నాటి యుద్ధానికి సంబంధించి చరిత్రలో నాయకురాలు నాగమ్మ పురికొల్పటంతో కోడిపోరు జరిగింది. పల్నాటి ఉత్సవాల్లో భాగంగా ఈ ఘట్టాన్ని పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవతో కలిసి స్థానిక వీర్ల దేవాలయ ఆవరణలో కోడిపందేలను నిర్వహించారు. మాచర్ల రాజ్యం తరపున పల్నాటి బ్రహ్మనాయుడి చిట్టిమల్లును ఎమ్మెల్యే చేతబూనారు, గురజాల రాజ్యం తరపున నాయకురాలు నాగమ్మ పందెపు కోడి శివంగి డేగను వైసిపి మండల నాయకులు కొంగర సుబ్రహ్మణ్యం చేతబట్టుకొని సంప్రదాయ ప్రకారం కోడి పందేలను నిర్వహించారు. పందెంలో బ్రహ్మనాయుడు కోడి (చిట్టిమల్లు) రెండు సార్లు విజయం సాధిస్తుంది. మూడోసారి ఎవరు గెలిస్తే వారు రాజ్యం వదిలి వెళ్లాలని అలనాడు

▶ 2లో

ఆటపై ఆసక్తి లేదు..!

- ఆడుదాం ఆంధ్రకు స్పందన కరువు
- క్రీడారంగాన్ని నిర్లక్ష్యం చేయడమే కారణమా?
- స్టేడియంల అభివృద్ధిపై దృష్టి సారించని ప్రభుత్వం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి



క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారుల ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆడుదాం ఆంధ్ర' క్రీడ పోటీలకు తగిన స్పందన కరువైంది. ఈ పోటీలు ఈనెల 15 నుంచి ప్రారంభం కావాల్సి ఉన్నా అనివార్య కారణాల వల్ల 26కు వాయిదా వేశారు. క్రీడాకారులను ఎంపిక చేసే బాధ్యతలను వాలంటీర్లకు అప్పగించారు. దీంతో వారు విద్యార్థులు, యువకుల ఇళ్లకు వెళ్లి వివరాల నమోదుకు ప్రయత్నిస్తున్నా ఎక్కువ మంది ఆసక్తి చూపడం లేదని తెలిసింది. గతనెల 27 నుంచి ఇప్పటి వరకు ఒక్కో వాలంటీరు పరిధిలో 10 మంది కూడా నమోదు కాకపోవడంపై అధికారులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఆసక్తి కల వారు నేరుగా సచివాలయాల్లో లేదా వాలంటీర్ను సంప్రదించాలని, లేదా 1902కు ఫోన్ చేసి అయినా ఈనెల 13లోగా పేర్లు నమోదు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. అయినా స్పందన లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసింది. రిజిస్ట్రేషన్ల నమోదుపై ఇప్పటికే ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి.

తొలుత గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ సచివాలయం

▶ 2లో

ఆశా వర్కర్లతో గొడ్డు చాకిరి

ధర్నాలో నాయకుల ఆగ్రహం - ముగిసిన ఆందోళన - నరసరావుపేటలో భారీ ర్యాలీ

2 లో

గుంటూరులో మాట్లాడుతున్న ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ధనలక్ష్మి

నరసరావుపేటలో భారీ ప్రదర్శనకు వచ్చిన ఆశా కార్యకర్తలు

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి ఉద్యమాలకు తీరని లోటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రాష్ట్ర మాజీ అధ్యక్షులు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి ఉపాధ్యాయ, ఉద్యోగ, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా చెరుకువాడ సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు

▶ 2లో

క్రోసూరులో నివాళులర్పిస్తున్న అంగన్వాడీలు

ఎమ్మెల్సీ సాబ్జీ మృతి ఉద్యమాలకు తీరని లోటు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదంలో సాబ్జీ మృతి చెందడంపై తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. ఉపాధ్యాయునిగా కొనసాగుతూ ఉపాధ్యాయ, ప్రజా సమస్యల పట్ల అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యమం కోసం ఉద్యోగానికి రాజీనామా చేశారని కొనియాడారు. ఆశాల 36 గంటల నిరసన, అంగన్వాడీల సమ్మె శిబిరాల్లోనూ సంతాపం తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలే కాకుండా ప్రజలు సమస్యలపై నిరంతరం పోరాడిన, ఎమ్మెల్సీగా అనేక సమస్యలపై శాసన మండలిలో గళం విప్పిన షాబ్జి మృతి బాధాకరమని సిపిఎం ముప్పాళ్ల మండల కార్యదర్శి జి.బాలకృష్ణ అన్నారు. మాచర్లలో యుటిఎఫ్, జెవివి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నాయకులు జెవికెఎస్ ప్రసాదు మాట్లాడుతూ ఉపాధ్యాయుడిగా, ఉపాధ్యాయ సంఘ నాయకునిగా, ఎమ్మెల్సీగా సాబ్జి కృషిని, పోరాట పటిమను కొనియాడారు. ఆయన చిత్రపటానికి నాయకులు ఎస్కె గాలీబ్, ఎ.నాసర్‌రెడ్డి, ఎస్కె ఆయేషాసుల్తానా, కె.కేశవరెడ్డి, శ్రీనివాసరాజు, కేళం ఆదినారాయణ తదితరులు పూలమాలలేసి నివాళులర్పించారు. అమరావతిలో సాబ్జికి నివాళులర్పించారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మెలో మాట్లాడి ఆశాల ఆందోళనకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న సందర్భంలో ప్రమాదానికి గురై మరణించారని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు, సయ్యద్ మోదిన్‌వలి, అంగన్వాడీలు ఉన్నారు. సాబ్జి మృతికి సిఐటియు గుంటూరు జిల్లా నాయకులు ఎస్-ఎస్ చెంగయ్య, మంగళగిరి నాయకులు వై.కమలాకర్, అంగన్వాడీ యూనియన్ నాయకులు హేమలత సంతాపం తెలిపారు.

నల్ల చీరలతో నిరసన

ప్రజాశక్తి - ముప్పాళ్ల, క్రోసూరు : అంగన్వాడీల సమ్మెలో భాగంగా నాలుగో రోజైన శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నల్లచీరలు ధరించి నిరసన తెలిపారు. వీరి వద్దకు వచ్చిన ఎంపిడిఒ ఏవీ రంగారావు మాట్లాడుతూ సమ్మె విరమించాలని కోరగా తాము ఎదుర్కొంటున్న సమస్యలను అంగన్వాడీలు వివరించారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి, నాయకులు దేవసహాయం, అంగన్వాడీలు పాల్గొన్నారు. క్రోసూరులో సమ్మె శిబిరాన్ని సిపిఎం మండల కార్యదర్శి టి.హనుమంతరావు, బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు జి.శేఖర్ సందర్శించి మద్దతు తెలిపారు. అనంతరం ప్రదర్శనగా తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం ఇచ్చారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్ల తాళాలు పగలగొట్టండని ప్రభుత్వమే ఆదేశాలివ్వడం దుర్మార్గమని, ఒకవైపు చర్చలంటూ మరోవైపు ఇలా భయభ్రాంతులకు గురి చేయడం ఏమిటని నిలదీశారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.

క్వింటాళ్ 'ఎ' గ్రేడ్ ధాన్యానికి రూ.2203

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ధాన్యం కొనుగోలుపై రైతులకు అవగాహన కోసం వ్యవసాయ శాఖ ప్రచురించిన కరపత్రాలను కలెక్టరేట్‌లో పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఎ' గ్రేడ్ ధాన్యం క్వింటాళ్ రూ.2203కు, సాధారణ రకమైతే రూ.2183కు కొనుగోలు చేస్తామని చెప్పారు. ఇందుకు అవసరమైన గోనెసంచులు సమకూరుస్తామని, వాటి వినియోగ చార్జీలు 40 కిలోల సంచికి రూ.3.39, హమాలీ కూలి క్వింటాళ్‌కు రూ.17.17, స్థానికంగా నిర్ణయించిన రేట్ల ప్రకారం రవాణా ఛార్జీల చెల్లింపు ఉంటుందన్నారు. కొనుగోలు నిబంధనలపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులు, సిబ్బందికి సూచించారు.

ఆశా వర్కర్లతో గొడ్డు చాకిరీ

ముగిసిన 36 గంటల ఆందోళన - నరసరావుపేటలో భారీ ర్యాలీ, జెసికి వినతి

ప్రజాశక్తి-గుంటూరు

చాకిరి బారెడు, జీతం మూరెడు అన్న చందంగా ఆశాల పరిస్థితి ఉందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి అన్నారు. ఆశా వర్కర్ల 36 గంటల నిరసన కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట శుక్రవారం నిర్వహించిన ధర్నాలో ఆమె ప్రసంగించారు. ఈ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదన్నారు. 14 రకాల యాప్స్, 26 కరాల రికార్డులతో పని చేయాలని చెబుతున్నారని, మరోవైపు గర్భిణులు సంక్షేమాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, 24 గంటలూ అందుబాటులో ఉండాలని అంటున్నారని అన్నారు. గర్భిణుల సంక్షేమంతోపాటు అదనంగా రకరకాల సర్వేలు చేయిస్తున్నారన్నారు. కనీసం మహిళలని కూడా చూడకుండా వారాంతపు సెలవులు, మెటర్నిటీ లీవులు లేకుండా గొడ్డు చాకిరీ చేయిస్తున్నారని మండిపడ్డారు. రూ.4 వేలు పెంచి, రూ.10 వేలు పెంచినట్లు అబద్ధపు ప్రచారం చేస్తోందన్నారు. ఏదైనా అత్యవసరం వస్తే గంట పర్మిషన్ కోసం కూడా అధికారుల వద్ద పడిగాపులు కాయాల్సి వస్తోందన్నారు. ఆశాలు మానసిక ఒత్తిడితో అనారోగ్యం బారిన పడుతున్నారని, కొందరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఆశాల కృషి ప్రభుత్వానికి గుర్తు లేదా అని ప్రశ్నించారు. అటువంటి వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం తగదన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే రానున్న కాలంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమాదేవి మాట్లాడుతూ ప్రభుత్వం ఆశాల పట్ల మానత్వం లేకుండా వ్యవహరిస్తోందని విమర్శించారు. గర్భం వచ్చినా, పిల్లల్ని పెంచాలన్నా సెలవులు లేవన్నారు. పోరాడి సాధించుకున్న మెటర్నిటీ లీవును ఆశాలకు మాత్రం వర్తింప చేయట్లేదన్నారు. కనీస వేతనాలు గానీ, సంక్షేమ పథకాలు గానీ ఇవ్వట్లేదన్నారు. సమస్యలు పరిష్కరించపోతే ఆశాలు ఐక్యం అవుతారని, ప్రభుత్వానికి తగిన గుణపాఠ చెబుతారని హెచ్చరించారు. యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి మాట్లాడుతూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ ఆశాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఆశాలకు సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు. ధర్నాకు ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్ పాల్గొని మద్దతు తెలిపారు. అనంతరం డిఎంహెచ్ఒ ఆఫీసు ప్రాంగణంలో బైటాయించి నిరసన తెలిపారు. అధికారులు అందుబాటులో లేకపోవటంతో, శనివారం చర్చలకు యూనియన్ నాయకులను డిఎంహెచ్ఒ ఆహ్వానించినట్లు నాయకులు తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మి అధ్యక్షతన జరిగిన నిరసనలో యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి, కోశాధికారి లక్ష్మి ప్రసంగించారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారీ ర్యాలీ, జెసికి వినతిపత్రంతో ఆశా కార్యకర్తల 36 గంటల నిరసన శుక్రవారం ముగిసింది. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నాచౌక్ వద్ద గురువారం నుండి నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 800 మందికి పైగా ఆశాలు స్థానిక ధర్నాచౌక్ వద్ద నుండి కలెక్టరేట్ వరకూ భారీ ప్రదర్శన చేశారు. ప్రదర్శనతో ఆ మార్గం కిక్కిరిసింది. అనంతరం జాయింట్ కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్‌కు యూనియన్ నాయకులు వినతి పత్రాన్ని ఇచ్చి సమస్యలను వివరించారు. జెసి స్పందిస్తూ... సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తక్కువ గౌరవ వేతనాలతో ఆశా కార్యకర్తలు అందిస్తున్న సేవలు అభినందనీయమని చెప్పారు.

తొలుత ధర్నాచౌక్‌లో నిరసనకు యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.రత్నకుమారి అధ్యక్షత వహించారు. వివిధ సంఘాల వారు వీరికి మద్దతు తెలిపారు. ఇందులో భాగంగా అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ సంఘీభావం తెలిపి మాట్లాడారు. ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26 వేల కనీస వేతనం ఇవ్వాలన్నారు. దీనిపై ఎన్నాళ్లుగానే పోరాడుతున్నా దున్నపోతు మీద వానపడినట్లుగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన సలహాలిస్తూ, సేవలందించే ఆశాలు, అంగన్వాడీలు ఆరోగ్యంగా ఉండాలంటే వారు పౌష్టికాహారం తినవసరం లేదా? అని అందుకు కనీస వేతనాలు అవసరం లేదా? అని ప్రశ్నించారు. కనీస వేతనం, పెన్షన్, ఇఎస్ఐ ఇవ్వాలనే సుప్రీంకోర్టు ఆదేశాల అమలునే తాము కోరుతున్నామని చెప్పారు. స్కీం వర్కర్లతో వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని, ఇటీవల జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆశాలు కీలకంగా పని చేశారని చెప్పారు. ఇదే క్రమంలో పని ఒత్తిడితో ఒక కార్యకర్త గుండెపోటుకు గురై మృతి చెందగా యూనియన్ పోరాడి ఆర్థిక సాయాన్ని సాధించిందని చెప్పారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.శివకుమారి మాట్లాడుతూ సమస్యలను పరిష్కరిస్తారో.. అధికారం నుండి దిగిపోతారో ప్రభుత్వం తేల్చుకోవాలన్నారు. కోవిడ్ కాలంలో ప్రాణాలకు తెగించి పనిచేసిన ఆశా కార్యకర్తలకు గ్రూప్ ఇన్సూరెన్స్ కల్పించాలని, ఆన్‌లైన్ వర్క్ పేరుతో పనిభారం, వేదింపులు తగ్గించాలని డిమాండ్ చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే తెలంగాణలో కెసిఆర్‌కు పట్టిన గతే ఇక్కడ జగన్‌కు పడుతుందని హెచ్చరించారు. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జిల్లా కార్యదర్శులు ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, ఏపూరి గోపాలరావు సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సిఐటియు నరసరావుపేట మండల అధ్యక్షులు షేక్ సిలార్ మసూద్, యూనియన్ నాయకులు ఎం.భూలక్ష్మి, ధనలక్ష్మి, కె.బుజ్జి, పి.బుజ్జి, కోటేశ్వరి పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా జెసికి వినతిపత్రం ఇస్తున్న ఆశాలు, నాయకులు

తాళాలు ధ్వంసం..

(మొదటి పేజీ తరువాయి)

ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని మరో వారు తెచ్చిన తాళాలను మళ్లీ కేంద్రాలకు వేసి వెళ్లిపోయారు. ఇది తెలిసిన అంగన్వాడీలు అదే కేంద్రాల వద్ద నిరసన తెలిపారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలోని అంగన్వాడి కేంద్రాల తాళాలను వీఆర్వో, సచివాలయాల సిబ్బందితో ఐసిడిఎస్ పల్నాడు జిల్లా పీడీ అరుణ పగలగొట్టించారు. వాటిల్లోని సరుకు నిల్వలను రికార్డుల్లో నమోదు చేయించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒతో సమావేశమయ్యారు. కొందరు అంగన్వాడీ కార్యకర్తలను పిలిపించి బెదిరింపు ధోరణితో మాట్లాడారు. కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న అంగన్వాడీలను పట్టించుకోకుండానే వెళ్లిపోయారు. సత్తెనపల్లి పట్టణంలోని పలు కేంద్రాల తాళాలను సచివాలయ సిబ్బంది పగలగొట్టించారు. ఈ చర్యను ఖండిస్తూ తహశీల్దార్‌కు అంగన్వాడీలు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు ఎస్సీ కాలనీలోని రెండు కేంద్రాల తాళాలను సచివాలయ సిబ్బంది పగలగొట్టారు. కేంద్రంలోని సరుకును పంచాయతి కార్యదర్శి, విఆర్ఒ, ఐసిడిఎస్ సూపర్వైజర్ స్వాధీనం చేసుకున్నారు. మండల కేంద్రమైన అమరావతిలోని గోపాల్‌నగర్ సమీపంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం తాళాలను తహశీల్దార్ విజయశ్రీ, ఇఒపిఆర్‌డి కె.గంగాధర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పగలగొట్టారు. వీఆర్వో సురేష్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సచివాలయ సిబ్బందితో కలిసి గేటు తాళాలు, రూము తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. నాదెండ్ల మండలం ఈర్లపాడులో కేంద్రాన్ని సచివాలయ సిబ్బంది పగలగొట్టారు.

అధికారులకు వింత అనుభవం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో పలు చోట్ల అధికారులు అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను పగులగొట్టడానికి ప్రయత్నాలు చేశారు. స్వర్ణభారతి నగర్‌లోని ఓ కేంద్రాన్ని తాళం పగులగొట్టి తెరిపించారు. గుంటూరులోని వేళాంగిణి నగర్‌లో ఒక అంగన్‌వాడీ కేంద్రాన్ని తెరిపించాలని వెళ్లిన అధికారులకు వింత అనుభవం ఎదురైంది. సదరు భవనానికి గత 7 నెలలుగా అద్దె చెల్లించకపోవటంతో భవన యజమాని తాళాలు స్వాధీనం చేసుకున్నారు. అధికారులు తాళాలు ఇవ్వాలని కోరగా తమకు అద్దె బకాయిలు చెల్లిస్తే తాళాలిస్తామని చెప్పారు. అదే సమయంలో కూరగాయలు సరఫరా చేసే వారు కూడా వచ్చి తమకు రూ.5 వేలు బకాయిలు ఉన్నాయని, చెల్లించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. దీంతో అధికారులు చేసేది లేక వెనుదిరిగినట్లు తెలిసింది.

ఆటపై ఆసక్తి లేదు..!

(మొదటి పేజీ తరువాయి)

యూనిట్‌గా, పట్టణ ప్రాంతాల్లో వార్డు సచివాలయం యూనిట్‌గా క్రీడలను నిర్వహించాలని నిర్ణయించారు. సచివాలయ స్థాయిలో గెలుపొందిన వారికి మండల స్థాయిలో, అక్కడ గెలుపొందిన వారికి నియోజకవర్గ స్థాయిలో, తదుపరి జిల్లా స్థాయిలో, రాష్ట్ర స్థాయిలో పోటీల నిర్వహణకు ప్రణాళిక రూపొందించారు. క్రీడా సామగ్రిని ఇప్పటికే తెప్పించారు. పోటీల నిర్వహణకు జిల్లాలో 568 గ్రామ, వార్డు సచివాలయాలు పరిధిలో 244 క్రీడా ప్రాంగణాలను, 312 పిఇటిలు, పీడీలను ఎంపిక చేశారు. 15 ఏళ్లు దాటిన వారు ఈ క్రీడల్లో పాల్గొనొచ్చని ప్రకటించారు. క్రికెట్, బాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహణకు జట్ల ఎంపిక ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు. వాలీబాల్ జట్టుకు 12 మంది సభ్యులు, ఖోఖో జట్టుకు 15 మంది, కబడ్డీ జట్టుకు 12 మంది, బాడ్మింటన్ జట్టుకు ఇద్దరు క్రికెట్ జట్టుకు 16 మంది తప్పనిసరిగా ఉండాలనే నిబంధనలు క్షేత్రస్థాయిలో ఇబ్బందికరంగా మారాయనిపలువురు వాలంటీర్లు చెబుతున్నారు.

ప్రధానంగా జిల్లాలోని చాలా ప్రాంతాల్లో క్రీడామైదానాలు అధ్వానంగా మారాయి. నిర్వహణ లోపం, పర్యవేక్షణ లేకపోవడం, క్రీడల అభివృద్ధికి పదేళ్లుగా తగిన ప్రోత్సాహం లేకపోవడం, నిధుల లేమి, కార్పొరేట్ విద్యా వ్యవస్థ పెరగడం వల్ల ఔత్సాహిక క్రీడాకారుల సంఖ్య బాగా తగ్గింది. ఉమ్మడి జిల్లాలో పేరెన్నికగన్న గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి పదేళ్లుగా నిలిచిపోయింది. టిడిపి హయాంలో పిపిపి విధానంలో అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించినా కార్యరూపం దాల్చలేదు. వైపిపి అధికారంలోకి వచ్చాక సైతం స్టేడియం అభివృద్ధిపై దృష్టి సారించలేదు. చాలా ప్రాంతాల్లో క్రీడా స్థలాలను అభివృద్ధి చేయకపోవడం వల్ల క్రీడాకారుల సంఖ్య పెరగడం లేదు. ఈ కారణాలన్నింటి నేపథ్యంలో 'ఆడుదాం ఆంధ్ర'కు స్పందన పెద్దగా లేదనే వ్యాఖ్యలు వినపడుతున్నాయి.

ఉత్సాహంగా కోడిపోరు

(మొదటి పేజీ తరువాయి)

బ్రహ్మానాయుడును నాయకురాలు నాగమ్మ రెచ్చగొడుతుంది. దీంతో మూడోసారి కోడిపందేనికి పల్నాటి బ్రహ్మానాయుడు సిద్ధం అవుతాడు. నాయకురాలు నాగమ్మ తంత్రాలతో ఆమె కోడి అయిన శివంగి డేగ విజయాన్ని సాధిస్తుంది. దింతో బ్రహ్మనాయుడు రాజ్యాన్ని వదిలి అరణ్యవాసానికి వెళ్లినట్లు చరిత్ర చెబుతోంది. దీన్ని గుర్తు చేస్తూ నిర్వహించిన కోడిపందేలు ఎంతో రసవత్తరంగా కొనసాగాయి. ఈ ఘట్టాన్ని చూడ్డానికి వైసిపి నాయకులు కె.చలమారెడ్డి, వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, వీరాచారావాంతులు, ప్రజలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాటి చరిత్ర చిహ్నాలను కాపాడుకుంటూ ఈ చరిత్రను దేశం నలుమూలలకు విస్తరింపచేసేలా కృషి చేయాల్సిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందన్నారు. 900 ఏళ్లుగా పల్నాటి ఉత్సవాలు నిరాటకంగా కొనసాగుతున్నాయని చెప్పారు. వీర్ల దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

కారంపూడిపాడులో కేంద్ర బృందం పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి :వట్టిచెరుకూరు మండలం కారంపూడిపాడు గ్రామంలో ఇటీవల సంభవించిన తుపాను కారణంగా దెబ్బతిన్న వరి ధాన్యమును పరిశీలించి శాంపిల్స్ సేకరించుటకు గాను కేంద్ర బృందం శుక్రవారం ఈ ప్రాంతంలో పర్యటించింది. కేంద్ర ప్రజా పంపిణీ ఆహార శాఖ, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శివకుమార్ నేతత్వంలో దెబ్బతిన్న వరి ధాన్యమును పరిశీలించి శాంపిల్స్ సేకరించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి మాట్లాడుతూ రైతుల నుండి దెబ్బతిన్న వరి పంట ధాన్యమును శాంపిల్స్ సేకరించి ప్రభుత్వ టెస్టింగ్ లాబరేటరీకి పంపడం జరుగుతుందని జెసి తెలియజేశారు. ఈ నివేదిక అందిన వెంటనే ప్రభుత్వం ధాన్యం సేకరణ నిబంధనలు సడలింపు కొరకు నివేదిక పంపుతామని తెలిపారు. జిల్లా మేనేజర్ పౌరసరఫరాల శాఖ లక్ష్మీ, జిడిసిఎంఎస్ మేనేజర్ హరి గోపాల్, అసిస్టెంట్ డైరక్టర్ శ్రీనివాసరావు, తహశీల్దార్ నాసరయ్య, టెక్నికల్ ఆఫీసర్ యూనస్ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిజిహెచ్‌ను సందర్శించిన న్యాయమూర్తులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

హైకోర్ట్ ఉత్తర్వుల మేరకు శిక్షణ నిమిత్తం ఏపీ జ్యూడిషల్ అకాడమీ నుంచి వివిధ జిల్లాల నుంచి న్యాయ మూర్తులు 29 మంది శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రి ని పరిశీలించారు. జ్యూడిషల్ అకాడమీ డైరెక్టర్ ఏ హరిహర నాధ శర్మ పర్యవేక్షణలో శిక్షణ కోసం వచ్చిన న్యాయమూర్తులు ఆసు పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. ముందుగా జిల్లా న్యాయమూర్తులు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్‌తో వివిధ అంశాల పై చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ వైద్యం అందుతుందని అందుకు ఆవస రమైన సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం పలు జిల్లాల నుంచి వచ్చిన న్యాయమూర్తులు వివిధ వార్డులను పరిశీలించారు. మెడికల్ లీగల్ కేసుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోస్టు మార్టం గురించి సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ వై శ్రీనివాస రావు, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ బిందు మాధవి, అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు.

రెండో రోజుకు తపాలా ఉద్యోగుల సమ్మె

ప్రజాశక్తి-గుంటూరు : అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తపాలా ఉద్యోగులు చేపట్టిన సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక అరండల్‌పేటలోని పోస్టాఫీసు వద్ద ఏర్పాటు చేసిన సమ్మె శిబిరంలో జిడిఎస్ ఎన్‌ఎఫ్‌పిఇ రాష్ట్ర కార్యదర్శి యం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లు సాధించే వరకూ పోరాడతామని, అన్ని సంఘాలు మద్దతు ఇవ్వాలని కోరారు. జిడిఎస్ ఉద్యోగులకు మెడికల్ ఫెసిలిటీ కల్పించాలని, గ్రాట్యుటీ పరిమితి పెంచాలని, సీనియర్లకు ఇంక్రిమెంట్లు ఇవ్వాలని, పెయిడ్ లీవులు దాచుకొని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలని, పెన్షన్ ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధనకు సమ్మె చేస్తున్నట్లు చెప్పారు. ఈ సమ్మెలో గుంటూరు డివిజన్ కార్యదర్శి శేషిరెడ్డి, వీరాస్వామి, శ్రీనివాస రెడ్డి, బాలాజీ, శ్రీనివాసరావు, జానకి రామయ్య పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై న్యాయవిజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు లీగల్

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యాలయంలో సంస్థ జిల్లా కార్యదర్శి టి.లీలావతి ఆధ్యక్షతన శుక్రవారం మహిళా చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశంలో పానెల్ అడ్వకేట్ ఎస్‌బిఎ ఝాన్సీ ఐపీసీలోని మహిళ చట్టాల గురించి వివరించారు. పానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు భారతరాజ్యాంగం- ప్రాథమిక హక్కులు, విధులు, మహిళలకు గల హక్కులు గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. లీలావతి మాట్లాడుతూ న్యాయ సేవాధికార చట్టం, పనిచేసే చోట మహిళలకు గల రక్షణ గురించిన చట్టాల పట్ల అవగాహన కలిగించారు. చైర్మన్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ గుంటూరు చైర్మన్. పి.వి.రాంబాబు పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ చట్టాల గురించి మహిళలకు గల హక్కులు గురించి మాట్లాడారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్థసారథి చేతులు మీదగా వికలాంగులకు వీల్‌చైర్స్ అందించారు.

పుస్తక ప్రదర్శనకు విశేష స్పందన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులోని ఎఎల్ బిఈడి కళాశాలలో నిర్వహిస్తున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. పెద్ద సంఖ్యలో పుస్తక ప్రియులు ప్రదర్శనకు హాజరు అవుతున్నారు. ఈనెల 31 వరకు ప్రదర్శన జరగనుంది. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన జరుగుతోంది. పుస్తక మహోత్సవంలో 40 రకాల ప్రచురణ సంస్థలు ప్రచురించిన 20 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

ప్రిన్సిపాల్‌ను అభినందిస్తున్న అధ్యాపకులు

చలపతి కాలేజీకి జాతీయ స్థాయి అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు :లాంలోని చలపతి ఇంజినీరింగ్ కాలేజికి జాతీయ స్థాయిలో డిజి -100 అవార్డు దక్కిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్ తెలిపారు. ఇండియా హ్యాబిటేట్ సెంటర్ ద్వారా ప్రారంభించిన కాల్వియయం అనే సంస్థ ఆధ్వర్యంలో డిజి-100 సమ్మిట్ నిర్వహించగా దేశంలో పలు ఇంజినీరింగ్ కాలేజిలు పాల్గొన్నాయని, ఎపి నుండి చలపతి ఎంపికైనట్లు చెప్పారు. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ టెక్నాలజిని వినియోగించు కోవటంలో ముందుపీఠిన ఉన్నందున కళాశాలకు ఈ వార్డు దక్కినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌కు చలపతి విద్యా సంస్థల ఛైర్మన్ వై.వి.ఆంజనేయులు, కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డి.తిరుపతినాయుడు తదితరులు అభినందించారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్ట్

34 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గతంలో ద్విచక్ర వాహనాల చోరీ మరియు పలు కేసులలో జైలు శిక్ష అనుభవించినా తీరు మారని వ్యసనాలకు బానిసైన యువకుడు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని సత్తెనపల్లి, పెదకూరపాడు, వినుకొండ, మార్టూరు, ఇంకొల్లు ,పొన్నూరు, కాకుమాను ఐనవోలు తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో ద్విచక్ర వాహనాలు చోరీ చేసి చివరకు పోలీసులకు పట్టుబడి జైలు పాలయ్యాడు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ వై శంకర్ రెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. డిఎస్పీ కె.వి మహేష్ ఆదేశాల మేరకు తమకు అందిన సమాచారంతో రంగంలోకి దిగిన వినుకొండ రూరల్ సి.ఐ యు. సుధాకర్ బాబు, ఐనవోలు ఎస్ఐ లక్ష్మీనారాయణ రెడ్డి సిబ్బందితో వినుకొండ మండలం ఉప్పలపాడు గ్రామ సమీపంలో ఉన్న ద్విచక్ర వాహనాల దొంగ ఎడ్లపాడు మండలం లింగారావుపాలెం గ్రామానికి చెందిన వీరభద్రరావును అదుపులోకి తీసుకున్నారు. నిందితున్ని పోలీసులు తమదైన శైలిలో విచారించగా ద్విచక్ర వాహనాలు ఉన్న ప్రాంతాన్ని చెప్పడంతో ఆ వాహనాలను స్వాధీనం చేసుకుని అయినవోలు పోలీస్ స్టేషన్ కు తరలించామన్నారు. మొత్తం 34 ద్విచక్ర వాహనాలలో 2 వాహనాల యజమానులు తెలియాల్సి ఉందన్నారు. పట్టుబడిన వాహనాలు విలువ సుమారు రూ 24 లక్షల ఉంటుందన్నారు.

మాట్లాడుతున్న ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి

గ్రామపంచాయతీ కార్యాలయం గొడవర్రు

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెంబరు:08/2023 **తేదీ:14-12-2023.**

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం, గొడవర్రు గ్రామపంచాయతీకి చెందిన చేపల పాటలు బహిరంగ వేలం ది:19/12/2023న ఉదయం :10.00 గంటలకు (గొడవర్రు గ్రామపంచాయతీ కార్యాలయం) గ్రామ సచివాలయం నందు గ్రామపంచాయతీ పరిధిలో గల చేపల చెరువు యందు చేప పిల్లలను వేసి పెంచుకొని హక్కులను 1431,1432, ఫసలీలకు బహిరంగ వేలము నిర్వహించబడుచున్నది. సదరు వేలములో పాల్గొనువారు షరతులకు కట్టుబడి వేలములో పాల్గొనవలెను. వేలంపాట పూర్తి వివరాలకు గ్రామపంచాయతీ కార్యాలయ పని వేళలో సంప్రదించగలరు. సంప్రదించవలసిన ఫోన్ నెం : **6281790905**

పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ కార్యాలయం, గొడవర్రు.

ఆలయం వాచ్‌మెన్‌పై దాడి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్ :పెదకాకాని శివాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న ఇల్లా రాంబాబు శుక్రవారం శివాలయం గేటు వద్ద డ్యూటీ నిర్వహిస్తున్నాడు. విజయవాడకు చెందిన భక్తులు శివాలయానికి విచ్చేశారు. శివాలయం లోపల నుండి బయటకు వెళ్లే గేటుకు తాళం వేశారని ఇటువైపు వెళ్లాలని సమాధాన మిచ్చారు. అటువైపు వెళ్లొద్దంటావా అని దురుసుగా ప్రవర్తించి దాడి చేశారు. ఘటనలో వాచ్‌మెన్ రాంబాబు తలకు బలంగా గాయం అవటంతో చికిత్స నిమిత్తం గుంటూరు జిజిహెచ్‌కి తరలించారు.

రాంబాబుని పరామర్శించిన సిఐటియు నాయకులు

శివాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తూ దాడి ఘటనలో గాయపడి, జిజిహెచ్‌లో చికిత్స పొందుతున్న రాంబాబును శుక్రవారం జిల్లా సిఐటియు నాయకులు వై.నేతాజీ, నన్నపనేని శివాజీ, రాజా రమేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాంబాబు పై దాడి చేసిన వారిని అరెస్టు చేసి అతనికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కొంతమంది నాయకులు దాడి చేసిన వారిని తప్పించే ప్రయత్నం చేస్తున్నారని, దాడిచేసిన వారిని అరెస్టు చేసి బాధితుడు వాచ్‌మెన్‌కు న్యాయం చేయాలని కోరారు.

రాంబాబును పరామర్శిస్తున్న వై నేతాజీ, ఎన్ శివాజి

మహారాజశ్రీ సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు మిర్యాలగూడ గారి సమక్షంలో

ఐ.పి. నెం. 12 ఆఫ్ 2022

బిట్వీన్ :
పి.కోటిరెడ్డి .... పిటీషనర్
బి.సోమిరెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్

టు :
ఆర్-5 : భద్దిగం నర్సిరెడ్డి తండ్రి రామిరెడ్డి, వయస్సు 55 సం।।లు, వృత్తి : వ్యాపారం, నివాసం : సుబ్బారెడ్డిపాలెం గ్రామం, మాచర్ల మండలం, గుంటూరుజిల్లా. ఎ.పి.

సదరు పై పిటీషనర్ తనను దివాలాదారుడుగా ప్రకటించమని పై ఐ.పి.ని సదరు పై కోర్టులో ఐ.పి. దాకలా చేయడం జరిగింది. అట్టి ఐ.పి.లో ఎన్నిసార్లు మీకు కోర్టుద్వారా మరియు రిజిష్టర్డు పోస్టు ద్వారా నోటీసులు పంపినను, మీరు ఇంటి వద్ద లేని కారణమున అవి తామీలు, కాక వాపసు వచ్చుచున్నవి. కావున ఈ నోటీసును కోర్టు నోటీసుగా భావించి తేది : 8-1-2024 రోజున ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ ఆర్డరు పొందిన న్యాయవాది ద్వారా కానీ పై కోర్టువారి ఎదుట హాజరై మీ యొక్క జవాబు దాఖలా చేసుకొన గలరు. లేనిచో పై కోర్టువారు పైన తెలిపిన ఐ.పి.ని మీ పరోక్షంలో తీర్మానించబడును.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
ఎస్‌కె.మస్తాన్‌వలి
అడ్వకేటు, మిర్యాలగూడ
సెల్ : 9949271294

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు,రేపల్లె

E.P.No.75/2023 in O.S.No.408/2022

Between:
పోతంశెట్టి నరేష్ ...డి.హెచ్.ఆర్.
మరియు
చలమచర్ల శ్రీనివాసరావు ..జె.డి.ఆర్

టు:(జె.డి.ఆర్.) చలమచర్ల శ్రీనివాసరావు, తండ్రి: అక్కులు, నివాసం:డోరు నెం.11-12-12, రత్నాల చెరువు, యస్.టి.కాలనీ, మంగళగిరి టౌన్ మరియు మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ (E.P) లో జె.డి.ఆర్. అయిన మీకు శ్రీ కోర్టు వారు సి.పి.సి. అండర్ ఆర్డరు 21, రూల్ 66 నోటీసును జారీ చేయు నిమిత్తము ఈపేపర్ ప్రకటనద్వారా ది.29-12-2023 వ తేదీన వాయిదా వేసి యున్నారు. కావున సదరు జె.డి.ఆర్. అయిన మీరు పైన తెలియపరచిన తేదీన పైన సూచించిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం. 10-30ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేని యెడల మీ పరోక్షమునందు తీర్మానించెదరని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారము)

వాయిదా:ది.29-12-2023

ఇట్లు
దొడ్డక బ్రహ్మయ్య,
న్యాయవాది, మంగళగిరి,
సెల్ నెం.9849379667.

మహారాజశ్రీ తెనాలి అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

E.P 9/2022 in OS 114/2015

బిట్వీన్:
Gottipalli Balaraju ...DHR
ఎదిరి
Gummadi Daveedu ...JDR
To,
Gummadi Daveedu, S/o Samuel,
C/o Meda Srinu, D.No.1-229/1,
Nagarajupalem, Davuluru Village,
Kollipara Mandal, Guntur Dist.

పై నెంబరులో డి.హెచ్.ఆర్ మీపై సదరు కోర్టులో డిక్రీ అమలు పిటీషనును దాఖలు చేసి యున్నందున మీ హాజరు నిమిత్తము ది.30-01-2024వ తేదికి వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 ని।।లకు మీరు స్వయంగా గాని, మీ తరపు న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల సదరు ఈ.పి.ని మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా:30-01-2024

బొల్లిముంత విజయ కుమార్,
డిహెచ్ఆర్ తరపు అడ్వకేట్,
తెనాలి, సెల్ నెం.9440853217

రాజధాని రైతుల ప్రత్యామ్నాయ ప్లాట్లకు ఈ - లాటరీ

భూ కేటాయింపు పత్రాలు అందించిన ఎపి సిఆర్‌డిఏ కమిషనర్

ప్రజాశక్తి - విజయవాడ : భూ సమీకరణ పథకంలో భూములను ఏపీ సీఆర్డీఏ వారికి అప్పగించి ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందేందుకు అంగీకారం తెలిపిన భూ యజమానులకు శుక్రవారం విజయవాడలోని ఏపీ సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో సంస్థ కమిషనర్ వివేక్ యాదవ్ ప్లాట్ల కేటాయింపు పత్రాలను అందించారు. ఈ - లాటరీ తీసి ప్లాట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ భూ సమీకరణ పథకంలో భాగంగా ఏపీ సీఆర్డీఏకు భూము లిచ్చిన రైతులకు గతంలో నివాస, వాణిజ్య ప్లాట్లను కేటాయించామని తెలిపారు. వీటిలో 3,356 ప్లాట్లు భూ సమీకరణ పరిధిలోని భూ సేకరణ పూర్తికాని భూమిలో ఉన్నట్లు గుర్తించామని వివరించారు. తొలి విడతలో 679 రైతులను ప్రత్యామ్నాయ ప్లాట్లు పొందాలని నోటీసులు జారీ చేశామని, తదుపరి రెండో పర్యాయం కూడా నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో 44 మంది రైతులు అంగీకారం తెలిపారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వారికి ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేం దుకు ఆన్లైన్ ర్యాండమ్ సిస్టమ్ ద్వారా ఈ - లాటరీ తీసి భూ యజమానులకు ప్లాట్ల కేటాయింపు పత్రాలు అందించామన్నారు. 16 గ్రామాల పరిధిలోని భూ యజమానులకు 31 నివాస, 13 వాణిజ్య ప్లాట్లను అందజేసి నట్లు తెలిపారు. ఈకార్యక్రమం ఏపీ సీఆర్డీఏ అదనపు కమిషనర్లు కట్టా సింహాచలం, అలీం బాషా పర్యవేక్షణలో జరిగింది. ల్యాండ్స్ విభాగం జాయింట్ డైరెక్టర్ టి.చిరంజీవి, ప్లానింగ్ అధికారి ఆర్.నాగేశ్వరరావు, ఎం.లక్ష్మీ ప్రసన్న, 16 గ్రామాల కాంపిటెంట్ అథారిటీలు పాల్గొన్నారు.

కంటికి రెప్పలా కాపాడేవారిపై చిన్నచూపా?

ఇళ్లలాంటి అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగలుగొట్టిన వారిపై కేసులు పెడతాం - చర్చల్లో కీలక సమస్యలను విస్మరిస్తున్న ప్రభుత్వ పెద్దలు - వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలుకు అంగీకరించే వరకూ సమ్మె - అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ - నాలుగో రోజుకు సమ్మె - పలు సంఘాలు, పార్టీల మద్దతు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

అంగన్వాడీ కేంద్రాల మా ఇళ్లు లాంటివని, ఇంటి తాళాన్ని ఇతరులు పగలగొటితే ఎలా కేసు పెడతామో అంగన్వాడీ కేంద్రాల తాళలు పగలుగొట్టిన ఘటనపైనా అంతే కేసు పెడతామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరామ్మ అన్నారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరాన్ని, చిలకలూరిపేట ఎన్ఆర్టి సెంటర్ వద్ద సమ్మె శిబిరాన్ని ఆమె ఆమె శుక్రవారం సందర్శించి మాట్లాడారు. ఎన్నో దశాబ్ధాలుగా చాలీచాలని వేతనాలతో పని చేస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని అప్పటి వరకు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ కంటే అదనంగా ఇస్తానన్న రూ రూ. వెయ్యి తక్షణమే అమలు చేయాలని కోరారు. గర్భిణులు, బాలింతలను కంటికి రెప్పలా కాపాడుతూ పోషకాహారం అందించడంతోపాటు ఆరోగ్య అవగాహన కల్పిస్తున్న నేపథ్యంలోనే మాత శిశు వు ఆరోగ్యకరంగా ఉన్నారనే విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. ప్రస్తుతం ఇస్తున్న పోషకాహారం కంటే మెరుగైన పోషకాహారం ఇవ్వాల్సి ఉన్నా ఐసిడిఎస్‌కు నిధులు కుదించి పథకాన్ని నీరుగార్చాలని చూస్తున్నారని మండిపడ్డారు. 50 మంది ఉన్న సెంటర్లను కూడా మినీ సెంటర్లు గానే కొనసాగిస్తున్నారని, చిన్నారులకు ఆహారం పెట్టడం, వారి మలమూత్రాలు శుభ్రం చేయడం, యాప్, రికార్డు వర్క్ వీటన్నింటితో అంగన్వాడీలు పని భారంతో కంగిపోతున్నారన్నారు. ఇటీవల నాలుగుసార్లు ప్రభుత్వ పెద్దలతో చర్చించగా ప్రధాన సమస్యలైన వేతనాల పెంపు, గ్రాట్యుటీపై హామీ ఇవ్వడం లేదని చెప్పారు. వేతనాలు పెంచకుండా, గ్రాట్యుటీ ఇవ్వకుండా సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. అధికారం పదవులను అనుభవిస్తూ రూ.2 లక్షల వేతనం, పదవి అనంతరం పెన్షన్ పొందే బొబ్బిలి ఎమ్మెల్యే అంగన్వాడీల పట్ల అధికారం మదంతో చేసిన అనుచిత వ్యాఖ్యలను తక్షణమే ఉససంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేకుంటే బుద్ధి చెబుతామని హెచ్చరించారు.

యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులతోపాటు స్కీమ్ వర్కర్లనూ సిఎం జగన్ మోసం చేశారని, వచ్చే ఎన్నికల్లో వైసిపికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ల సేవలతో తరిస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలకు విశేష సేవలు చేస్తున్న స్కీం వర్కర్ల పట్ల మాత్రం వివక్ష చూపుతోందన్నారు. ఈ విధానాలపై ప్రజలు చైతన్యవంతం కాకుండా ఉండేందుకు విద్యా వ్యవస్థనూ నాశనం చేస్తున్నారని, అంగన్వాడీ వ్యవస్థ నిర్వీర్యమూ ఇందులో భాగమని చెప్పారు. 3, 4, 5 తరగతులను హైస్కూల్లో కలపటం వల్ల రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల మంది పిల్లలు చదువుకు దూరమయ్యారని తెలిపారు. ఈ విధానాలపై అన్ని రంగాల వారు ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కెపి.మెటిల్డా దేవి మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, రెవెన్యూ అధికారులు, పోలీసులు అంగన్వాడీ సెంటర్ తాళాలు బలవంతంగా లాక్కునే ప్రయత్నం విరమించుకోవాలన్నారు. ప్రభుత్వం దిగొచ్చి సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు ఎఐటియుసి జిల్లా నాయకులు కె.రాంబాబు, డి.వరహాలు, జనసేన నాయకులు సయ్యద్ జిలాని తదితరులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న సమ్మె స్కీమ్ వర్కర్లందరికీ ఆదర్శనీయమన్నారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అందరి జీవితాలతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో యూనియన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మల్లీశ్వరి, సిఐటియు నాయకులు ఎం.కవిత, ఇంద్ర, నిర్మల, మాధవి, ఎఐటియుసి నాయకురాలు శోభారాణి ఫ్లోరిస్, నిర్మల, రాజకుమారి, నాజర్ బి, భారీగా అంగన్వాడీలు పాల్గొన్నారు.

సత్తెనపల్లి శిబిరంలో మద్దతు తెలుపుతున్న కన్నా లక్ష్మీనారాయణ

చిలకూరిపేటలో మాట్లాడుతున్న సుబ్బరావమ్మ, నరసరావుపేటలో సంఘీభావం తెలుపుతున్న పి.ప్రేమ్‌కుమార్, ఏపూరి గోపాలరావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఎన్ఆర్టి సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బరావమ్మ సందర్శించారు. యూనియన్ జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి మాట్లాడుతూ ఇప్పుడు వచ్చే జీతంతో కుటుంబాలు గడవక అప్పులు చేయాల్సి వస్తోందన్నారు. కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులతో నడిపించాలని చూస్తుండగా వారు రోజుకు రూ.500 కూలి అడుగుతున్నట్లు తెలిసిందని, అదే డబ్బులు తమకివ్వాలని అంగన్వాడీలు కోరుతున్నారని చెప్పారు. కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ, అంగన్వాడీ బెదిరింపులకు భయపడాల్సిన పనిలేదని, ఐక్యంగా ఉద్యమిస్తే విజయం సాధిస్తామని చెప్పారు. పోరాటాని తమ అండ ఉంటుందన్నారు. యూనియన్ సెక్టార్ అధ్యక్షులు జి.సావిత్రి మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేంద్రాల తాళాలు పగలగొట్టేందుకు సచివాలయ సిబ్బంది సిద్ధమవగా స్థానికులు అడ్డుకున్నారని చెప్పారు. అయితే ఆదిఆంధ్ర కాలనీలో వార్డు సచివాలయల ఉద్యోగులు తాళాలు పగలగొట్టి లోపకలికెళ్లారని, పోతావరం గ్రామంలో సిడిపిఒ శాంతకుమారి ఆధ్వర్యంలో ఇదే పని చేశారని విమర్శించారు. వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎన్ఆర్‌టి సెంటర్‌లోని సమ్మె శిబిరం నుండి కళామందిర్ సెంటర్ మీదుగా ఎంపిడిఒ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేసి ఎంపిడిఒకు శ్రీనివాసరావుకు వినతిపత్రం ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జికి ఈ సందర్భంగా సంతాపం తెలిపారు. సమ్మెకు యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసులురెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎ.చెన్నకేశ, నాయకులు తిరుపతిస్వామి, పార్థసారధి, ఎస్‌టియు నాదెండ్ల మండల కార్యదర్శి డి.దుర్గాప్రసాద్, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, సిఐటియు నాయకులు ఎం.విల్సన్, పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు ఎస్.బాబు మద్దతు తెలిపి మాట్లాడారు. యూనియన్ సెక్టార్ అధ్యక్ష కార్యదర్శులు జి.సావిత్రి, కె.రమాదేవి, గౌరవాధ్యక్షులు పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నరసరావుపేట సమ్మె శిబిరంలోనే భోజనాలు..

అమరావతిలో మానవహారం

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక పార్క్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని నాలుగోరోజైన శుక్రవారం సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ ప్రారంభించి మాట్లాడారు. అతి తక్కువ వేతనాలతో దశాబ్ధాల తరబడి మాతా, శిశు సంక్షేమం కోసం పాటుపడుతున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం న్యాయం కాదన్నారు. అంగన్వాడీలకు పోరాటాలు కొత్తకాదని, గతంలో అనేక సమస్యలను పోరాటాల ద్వారానే పరిష్కరించుకున్నారని, ఈ విషయాన్ని ప్రభు త్వం గుర్తించాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జికి నివాళులర్పించారు. ఇదిలా ఉండగా సెంటర్‌లో స్థలం కొద్దిగా ఉండటం, అంగన్ వాడీలు ఎక్కువ మంది హజరు కావటంతో చాల మంది ఎండలో కూర్చొని నిరసనలో పాలుపంచుకున్నారు. నాయకులు ఉషారాణి, ఇందిరా, కె.పద్మావతి, కోటేశ్వరి, సుందరలీల, రుక్మిణి, మహలక్ష్మీ, శివపార్వతీ, జిజి భాయ్, సిఐటియు నాయకులు బి.మహేష్, వెంకటరత్నం, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, సాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. స్థానిక తాలూకా సెంటర్లో సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అడుగుతున్న అంగన్వాడీలను వేధింపులకు గురి చేయడం తగదన్నారు. అంగన్వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టడం దుర్మార్గమని, అంగన్వాడీల పోరాటానికి టిడిపి అండగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో అందర్నీ మోసం చేసినట్లే అంగన్వాడీలనూ జగన్ మోసం చేశారని, టిడిపి అధికారంలోకి వస్తే అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తించేందుకు ప్రయత్నిస్తామని చెప్పారు. ఆయనతోపాటు పలువురు టిడిపి నాయకులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఇదిలా ఉండగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి చిత్రపటానికి అంగన్వాడీలు పూలమాలలేసి నివాళులర్పించారు. సిఐటియు మండల కార్యదర్శి పి.మహేష్, ఐద్వా పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎం.జ్యోతి, జి.ఉమశ్రీ, డి.విమల, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అమూల్య సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - వినుకొండ

నాలుగు రోజులుగా కొనసాగుతున్న సమ్మె శిబిరాన్ని సిఐటియు పట్టణ కార్యదర్శి ఎ.ఆంజనేయులు, నాయకులు శివరామకృష్ణ, బి.కోటయ్య, నాసర్‌బి సందర్శించి మద్దతుగా మాట్లాడారు. సమ్మెకు యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రేమ్‌కుమార్, విశ్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు అప్పరాజు నాగేశ్వరరావు, పోలయ్య, టిడిపి నాయకులు షమీంఖాన్, టీవీ సురేష్ బాబు సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

స్థానిక బంగ్లా సెంటర్‌లో నిర్వహిస్తున్న సమ్మె శిబిరం కొనసాగింది. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు మాట్లాడారు. కేంద్రాల తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ శిబిరం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన చేసి తహశీల్దార్ కార్యాలయంతోపాటు ఎంపిడిఒకు వినతిపత్రం ఇచ్చారు. సమ్మె శిబిరాన్ని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మార్తమ్మ, పరమేశ్వరరావు, గోవిందమ్మ, హద్దులు, అరుణకుమారి సందర్శించి సంఘీభావం తెలిపారు. పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించారు. మద్దతు తెలిపిన వారిలో ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎం.బాబు, ఇస్రాయిల్, ఎం.నాగేశ్వరరావు, సుశీల, పిడిఎం రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీనివాసరావు ఉన్నారు. సమ్మె శిబిరంలో అంగన్వాడి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు షేక్ హజ్ర, శాంతమణి, శివరంజిని, ఆనందకుమారి, గంగాభవాని, కవిత, వెంకటరమణ, బుజ్జి, జయశ్రీ, మాధవి, పద్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - అమరావతి

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం గాంధీబొమ్మ సెంటర్ వరకు ప్రదర్శన చేసి మానవహారంగా ఏర్పడ్డారు. యూనియన్ జిల్లా కార్యదర్శి జి.మల్లేశ్వరి మాట్లాడుతూ తెలంగాణలో కంటే అదనంగా జీతం ఇస్తామనే హామీని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నిలబెట్టుకోవాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సిఐటియు మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడుతూ అక్క, చెల్లెమ్మలకు నేనున్నాను అంటున్న సిఎంకు అంగన్వాడి చెల్లెమ్మలు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. సమస్యలపై పోరాడుతుంటే బెదిరింపులకు పూనుకోవడం దారుణమన్నారు.

మాచర్లలో సాబ్జికి నివాళులు

పిడుగురాళ్ల

వినుకొండ

అదే హోరు..సమ్మె పోరు

నాలుగో రోజుకు అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

వెల్లువెత్తిన రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకుల మద్దతు

గుంటూరులో

పెదనందిపాడులో పసిబిడ్డలతో సమ్మెలో అంగన్‌వాడీలు

గుంటూరు సమ్మె శిబిరంలోనే భోజనాలు చేస్తున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ హామీల అమలు, గ్రాట్యుటీ, సంక్షేమ పథకాల వర్తింపు తదితర డిమాండ్లతో అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె గుంటూరులో విజయవంతంగా కొనసాగుతుంది. కలెక్టరేట్ ఎదుట కొనసాగుతున్న సమ్మె శిబిరంలో నాలుగో రోజు ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.ధనలక్ష్మి, జనసేన నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్, రాష్ట్ర నాయకులు ఆళ్ల హరి, జెవివి నాయకులు జిల్లా వెంకట్రావు తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మధ్యాహ్నం పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్.సాబ్జి మృతి వార్త తెలుసుకున్న అంగన్‌వాడీలు సమ్మె శిబిరంలోనే మౌనం పాటించి సంతాపం తెలిపారు. అంగన్‌వాడీలను ఉద్దేశించి డి.రమాదేవి మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడటం సరికాదన్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోటంతో అప్పులు తెచ్చి, సెంటర్లను నిర్వహిస్తున్నారన్నారు. బిపి, షుగర్ బారిన పడుతున్నారని, విధుల్లో చనిపోతే పట్టించుకునే నాధుడే లేడన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన మాటను ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని విమర్శించారు. లబ్దిదారులంద రికీ సరిపడా ఆహారం, గుడ్లు ఇవ్వకుండా కొద్దిగా ఇచ్చి సర్దుకోమని చెబుతున్నారన్నారు. న్యాయమైన సమస్యలపై చేపట్టిన సమ్మె విజయవంతం అవుతుందని ఆకాక్షించారు. ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీలను బెదిరించాలని ప్రయత్నిస్తుందన్నారు. అంగన్‌వాడీల ఉద్యమ చరిత్ర ప్రభుత్వానికి బహుశా ప్రభుత్వానికి తెలియదేమోనని అన్నారు. రాష్ట్రంలో లక్షకుపైగా అంగన్‌వాడీలు ఉన్నారని, వారందర్నీ తొలగించే ధైర్యం ప్రభుత్వానికి ఉందా అని ప్రశ్నించారు. అంగన్‌వాడీలను తొలగిస్తే త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రభుత్వాన్ని అంగన్‌వాడీలు తొలగిస్తారని హెచ్చరించారు. చట్టాలపై, కోర్టు తీర్పులపై గౌరవం ఉంటే అంగన్‌వాడీలకు గ్రాట్యటీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మండల కార్యాలయంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావుకు వినతిపత్రం అందచేశారు. సమ్మె శిబిరానికి కార్యక్రమానికి యూనియన్ నగర కార్యదర్శి టి.రాధ అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ, నాయకులు చిన వెంకాయమ్మ, పద్మ, రమణ, వేదవతి, సిఐటియు నాయకులు బి.ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షు లు వి.రాధాకృష్ణమూర్తి, జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు, కాకుమాను

పెదనందిపాడు, కాకుమాను అంగన్వాడీల సమ్మె శిబిరాలను సిపిఎం, టిడిపి, ప్రజాసంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. పెదనందిపాడులో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు కాకుమాను నాగేశ్వరరావు, మాజీ ఎంపిపి బాలకృష్ణ, టిడిపి నాయకులు చెన్నుపాటి సురేంద్ర, నల్లమడ రైతు సంఘం నాయకులు బండి నాగేశ్వరరావు తదితరులు సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతు ప్రతిపక్ష నాయకుడుగా ఉన్నప్పుడు ప్రస్తుత ముఖ్యమంత్రి తెలంగాణ కన్నా అధికంగా జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారని దానికి అమలు చేయలేదని పేర్కొన్నారు. అంగన్వాడీలకు అమ్మ ఒడి, ఆసరా ప్రభుత్వ పథకాలు ఇవ్వకపోవడం సమంజసం కాదన్నారు. మండలంలో వరగాని, కాట్రపాడులో అంగన్వాడీ కేంద్రాల తాళాలు పగుల గొట్టారని, తాటాకు చప్పుళ్లకు బెదరమని తెలిపారు. అంగన్వాడీల సమస్య పరిష్కరించే వరకు సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించిందని తెలిపారు.

ప్రజాశక్తి-తాడేపల్లి

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించమంటే ప్రభుత్వం కార్యాలయాల తాళాలు పగులగొట్టడం సరికాదనీ, ప్రభుత్వ బెదిరింపులకు బెదరబోమని సిఐటియు రాష్ట్రకార్యదర్శి దమా.రమాదేవి అన్నారు. తాడేపల్లిలో అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపి ఆమె ప్రసంగించారు. ముందుగా అంగన్‌వాడీలు ఎండిఒ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి అనంతరం దీక్షలు ప్రారంభించారు టిడిపి గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ పోతినేని శ్రీనివాసరావు, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వి. వెంకటరావు, జనసేన నాయకులు ఎస్. నాగేశ్వరరావు, సిఐటియు నాయకులు వేముల దుర్గా రావు, బూరుగ వెంకటేశ్వర్లు తదితరులు సమ్మెకు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - తాడికొండ

తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు శుక్రవారం మోకాళ్ళపై నిరసన దీక్షలు చేపట్టారు. మాజీ ఎంపీపీ షేక్ రిజ్వానా, రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు కె జగన్ శిబిరాన్ని సందర్శించి సంఘీ భావం తెలిపారు.

ప్రజాశక్తి - వట్టిచెరుకూరు

అంగన్వాడీల సమ్మె శిబిరంలో ప్రాజెక్టు కార్యదర్శి ఎ పద్మ ప్రసంగించారు. అంగన్వాడీలకు టిడిపి జనసేన నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - కొల్లిపర :కొల్లిపరలో సమ్మె శిబిరంలో అంగన్వాడీలకు టిడిపి నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మద్దతు తెలిపి ప్రసంగించారు. టిడిపి అధికారంలోనిరాగానే అంగన్వాడీల హామీలు అమలు జరుగుతాయని ఆలపాటి పేర్కొన్నారు. నాయకులు వంగా సామిరెడ్డి, భీమవరం చిన్నకోటి రెడ్డి, అమత రాజు తదితరులు సమ్మెకు మద్దతు తెలిపారు.

వట్టిచెరుకూరులో

తుళ్లూరులో

తాడికొండలో

ఫిరంగిపురంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి

పొన్నూరులో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల మద్దతు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరిలో అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్లో మానవహారం నిర్వహించారు.సమ్మెకు మాజీ మున్సిపల్ కౌన్సిలర్, సిఐటియు నాయకులు వివి జవహర్లాల్, జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, పట్టణ కార్యదర్శి వై కమలాకర్, నాయకులు టి శ్రీరాములు, ఎం బాలాజీ, ఐఎఫ్‌టియు న్యూ సంఘం నాయకులు కే కోటేశ్వరరావు, కే ఆదినారాయణ మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

అంగన్వాడీల సమ్మెలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. పసి పిల్లలను చంకన పెట్టుకొని అంగన్వాడీలు సమ్మె కొనసాగిస్తున్నారు. అంగన్వాడీలకు సిపిఎం నాయకులు ఎం రవి, ఎం భాగ్యరాజు, జనసే నాయకులు బేతపూడి విజయ శేఖర్, ఆర్టిఐ అధ్యక్షులు పి చంద్రమోహన్, సిఐటియు నాయకులు పేరం బాబురావు,రజక వత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు శిబిరంలో అంగన్వాడీలకు మద్దతు తెలిపి సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు ప్రసంగించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు, నాయకులు కాకుమాను నాగేశ్వరావు, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి బైరగాని శ్రీనివాసరావు తదితరులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి -పెదకాకాని రూరల్

మండలంలో కొనసాగుతున్న అంగన్వాడీ దీక్షలకు టిడిపి రాష్ట్ర మహిళా కార్యాదర్శి వెలినేని రుక్మిణి, టిడిపి నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం అంగన్వాడీలు తహశాల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి సిఐటియు నాయకులు నన్నపనేని శివాజి ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రజాశక్తి-తెనాలి

తెనాలిలో అంగన్వాడీల సమ్మె శిబిరానికి జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్, ఎల్ఐసి యూనియన్ నాయకులు వి ఫణీంద్ర తదితరులు మద్దతు తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు కె బాబుప్రసాద్ ఆధ్వర్యంలో అంగన్వాడీలు శిబిరం నుంచి పురపాలక సంఘ కార్యాలయం వరకూ ర్యాలీ నిర్వహించిన అనంతరం అక్కడ మానవ హారంగా ప్రభుత్వ నిర్లక్ష్య దోరణిపై నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు షేక్ హుస్సేన్‌వలి, ఎవిన్ కుమారి, పి.పావని, కె.జ్యోతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు పెద్దదిక్కుగా ఉండవలసిన ముఖ్యమంత్రి అణచివేత ధోరణిలో వ్యవహరించడం బాధాకరమని ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. పొన్నూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీల సమ్మెకు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - మేడికొండూరు :అంగన్వాడీల సమ్మెకు జనసేన అధికార ప్రతినిధి న్యాయవాది రజనీ, పార్వతి నాయుడు, టిడిపి నాయకులు నార్నే శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు బొట్ల రామకృష్ణ సమ్మెకు మద్దతు తెలిపి ప్రసంగించారు.

ప్రజాశక్తి - చేబ్రోలు :చేబ్రోలు అంగన్వాడీలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. శిబిరాన్ని అంగన్వాడీ యూనియన్ సిఐటియు మండల కార్యదర్శి రత్న మంజుల ప్రారంభించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఆవాజ్ మైనార్టీ ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఎంఎ చిష్టి సమ్మెకు మద్దతు తెలిపి ప్రసంగించారు. ప్రజా ప్రతినిధులు మాట్లాడేటప్పుడు నోరు అదుపులో ఉంచుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను అనచాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల :దుగ్గిరాల అంగన్వాడీల సమ్మెకు సిఐటియు నాయకులు జెట్టి బాలరాజు, టిడిపి నాయకులు అనిత, జానకి, ఇపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు మల్లేశ్వరరావు, ఎఐటియుసి జిల్లా నాయకులు సత్యన్నారాయణ మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం :తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు నల్ల చీరలు ధరించి నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. నాయకులు రమాదేవి, పి రజని తదితరులు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.

ప్రత్తిపాడులో మద్దతు తెలిపి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

తాడేపల్లిలో మాట్లాడుతున్న దయా రమాదేవి

తెనాలిలో మానవహారం

కొల్లిపరలో మాజీ మంత్రి ఆలపాటి మద్దతు

మంగళగిరిలో మానవహారం

పెదకాకానిలో వినతి

చేబ్రోలులో మోకాళ్లమీద నిరసన

దుగ్గిరాలలో

మేడికొండూరు

కాకుమానులో

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పార్లమెంటుపై అగంతకుల దాడికి నిరసనగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెదకూరపాడులో శుక్రవారం ర్యాలీ నిరసన చేపట్టారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో ఉండటం దేశ ప్రజల దౌర్భాగ్యమని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి అన్నారు. పెదకూరపాడు బస్టాండ్ సెంటర్ నుండి ప్రియా హోటల్ వరకు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలతో పార్లమెంటుపై దాడికి నిరసనగా ర్యాలీ చేశారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-చిలకలూరిపేట

రోటరీ క్లబ్ ఆఫ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సం క్షేమ బాలుర వసతి గృహములో చేతుల పరిశుభ్రత పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించినట్లు ఆ క్లబ్ అధ్యక్షులు రొటేరియన్ కాపు వెంకట్రావు ఒక ప్రకటనలో తెలిపారు. వి ద్యార్థులకు సబ్బులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ డైరెక్టర్ కొల్లా శివరాం ప్రసాద్ క్లబ్ సభ్యులు, వసతిగృహ వార్డెన్ రాజబాబు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణంలో లీగల్ మెట్రాలజీ అధికారులు పలు దుకాణాల్లో దాడులు చేశారు .సత్తెనపల్లి పట్టణంలో ఇనుపచువ్వలు విక్రయ దుకాణాల్లో తూనికలు కొలతల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.గుంటూరు లీగల్ మెట్రాలజీ డెప్యూటీ కంట్రోలర్ టి.షాలేమ్ రాజు, అసిస్టెంట్ కంట్రోలర్ ఎన్.అల్లూరయ్యాలు దుకాణాలను తనిఖీ చేసి కాటాలను పరిశీలించారు. కాటాల్లో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారుల నుండి అపరాధ రుసుము వసూలు చేసినట్లు తెలిపారు. సత్తెనపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో లీగల్ మెట్రాలజీ పై అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. తూనికలు కొలతల గురించి బాలికలకు వివరించారు.

పెన్షనర్స్ అసోసియేషన్ సెమీ క్రిస్మస్

తప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక పెన్షనర్ అసోసియేషన్ సంఘ భవనంలో శుక్రవారం సంఘం సభ్యుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సంఘం అధ్యక్షులు మానం సుబ్బారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవరెండ్ డాక్టర్ కె.వసురాజు మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆదయ్య ట్రెజరర్ గుమ్మడి రాఘవయ్య జాయింట్ సెక్రటరీ నాగభూషణం పాల్గొన్నారు.

రక్షణ లేని భూ చట్టాన్ని రద్దు చేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ప్రజలు ఆస్తులకు రక్షణ లేని భూ హక్కు చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ,న్యాయవాది గుమాస్తాలు కోర్టు ప్రాంగాణంలోని న్యాయ దేవత విగ్రహం వద్ద ఆందోళన నిర్వహించారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ 27/2023 నుప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలి అన్నారు.

ప్రజాశక్తి-మాచర్ల

గుంటూరు బార్ అసోసియేషన్ సభ్యులైన ఎం చిని నాసరయ్యపై దాడి చేసిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక బార్ అసోసియేషన్ అధ్య క్షులు శీలం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. దాడికి నిర సనగా స్థానిక కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయ వాదులు విధులు బహిష్కరించారు. కఠిన చర్యలు తీసుకోకపోతే తమ ఆందోళన కొనసాగుతుందని హెచ్చరించారు. ఎపి భూ హక్కుల చట్టం 27/2003ను రద్దు చేయాలన్నారు.

పొట్టిశ్రీరాములకు ఘన నివాళి

ప్రజాశక్తి-పల్నాడు,గుంటూరు జిల్లాల విలేకరులు

పొట్టిశ్రీరాములకు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న జెసి, ఆర్‌డిఒ తదితరులు

ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణా లర్పించిన పొట్టి శ్రీరాములు అమరజీవిగా మిగిలారని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ వై.రవి శంకర్‌రెడ్డి అన్నారు. ఆయా జిల్లా కార్యాలయాలలో శుక్రవారం పొట్టి శ్రీరాములు 71వ వర్థంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాంశాలలో, మండల కేంద్రమైన రొంపిచర్లలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, సత్తెనపల్లి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కె.షమ్మీ ఆధ్వర్యంలో, సత్తెనపల్లిలోని స్థానిక వైసిపి కార్యాలయంలో నివాళులర్పించారు. వినుకొండలోని పాత మార్కెట్ వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవి క్లబ్స్ ఆర్యవైశ్య సంఘ సభ్యుల తో కలసి వినుకొండ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు మక్కెన మల్లికార్జునరావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. వినుకొండ నియోజక వర్గం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాముల విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మాచర్లలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు, పట్టణ ఆర్యవైశ్య సంఘం,యువజన సంఘం, మహిళా సంఘం, వాసవీ క్లబ్, వనితాక్లబ్ పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలను నిర్వహించారు. గుంటూరు లోని హిందూ కాలేజి కూడలిలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలసి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడి యాతో మాట్లాడుతూ పొట్టిశ్రీరాములు తెలుగు మాట్లాడే ప్రజలలో ఒకరిగా స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీ పిలుపు మేరకు అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని, స్వాతంత్ర్యం అనంతరం తెలుగు మాట్లాడే వారి కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని పోరాటం చేసిన మహనీయుడని కొనియాడారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు పాల్గొన్నారు. మంగళ గిరి మెయిన్ బజార్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ మేకల మోహనరావు నివాళులర్పించారు.

తొమ్మిది రకాల నిత్యావసరాలను రేషన్ దుకాణాల ద్వారా ఇవ్వండి

తహశీల్దార్‌కు ఐద్వా పట్టణ కమిటీ వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కందిపప్పుతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు రేషన్ దుకాణాల ద్వారా ప్రతి కార్డుదారునికి సరఫరా చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తెనపల్లి పట్టణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు తహసిల్దార్ సురేష్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా పట్టణ కార్యదర్శ గద్దె ఉమాశ్రీ మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం ప్రతి కార్డుదారునికి కేజీ కందిపప్పు ఇవ్వడం జరిగేదని కానీ ప్రస్తుతం కందిపప్పు రేషన్ దుకాణాలలో ఇవ్వడం లేదని అన్నారు. ప్రస్తుతం బయట మార్కెట్లో కందిపప్పు ధర కేజీ రూ.70 నుండి రూ.170 కు పెరగడంతో పేదలు మార్కెట్లో కొనలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కూలి పనులు చేసుకుని జీవించే పేదలు రక్తహీనతతో ఇబ్బంది పడుతున్నారని అటువంటి వారికి ప్రభుత్వం కందిపప్పు సరఫరా చేయకపోవడంతో తీవ్ర అనారోగ్యం పాలవుతున్నారని అన్నారు. బయట మార్కెట్లో అన్ని రకాల నిత్యవసర వస్తువులు ధరలు 100 శాతం నుండి 200 శాతం వరకు పెరిగాయని ఈ నేపథ్యంలో ప్రభుత్వం కందిపప్పుతో పాటు తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు ధరలు రేషన్ దుకాణాల ద్వారా ప్రతి కార్డుదారునికి సరఫరా చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు మునగాజ్యోతి, ధరణికోట విమల, గుంటుపల్లి రజిని, సావిత్రి, శ్రీదేవి, చేనేత కార్మిక సంఘం నాయకులు కట్టా శివ దుర్గారావు, గింజుపల్లి మస్తాన్‌రావు పాల్గొన్నారు.

వంగవీటి మోహనరంగా విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి -కారంపూడి



కాపునాడు ఆధ్వర్యంలో పట్టణంలోని బస్ షెల్టర్ ఎదురుగా వంగవీటి. మోహన్ రంగ విగ్రహం నెలకొల్పారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృ ష్ణారెడ్డి, కొమ్మారెడ్డి. చలమారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు.

రాష్ట్ర మైనార్టీ సెక్రటరీగా షేక్ ఖాదర్ బాషా

ప్రజాశక్తి - నరసరావుపేట

రాష్ట్ర మైనార్టీ సెక్రటరీగా నరసరావుపేట పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బాషా ఎన్నికయ్యారు. రాష్ట్ర మైనార్టీ సెక్రటరీగా నరసరావుపేట పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బాషా ఎన్నికయ్యారు.ఇప్పటివరకు నియోజవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడి గా కొనసాగిన షేక్ ఖాదర్ బాషా ఇపుడు నూతనంగా రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా షేక్ ఖాదర్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర మైనార్టీ సెక్రటరీ గా నియమించినందుకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి తన కృతజ్ఞతలు తెలిపారు.

బ్యాంకర్లు రుణాలు మంజూరు చేయాలి

జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

బ్యాంకర్లు ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి రుణాలను మంజూరు చేయాలని జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన డి.సి.సి సమావేశం, డి.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బ్యాంకులకు కేటాయించిన చివరి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు అమలుపై డి.సి.సి,డి.ఎల్.ఆర్.సి కన్వీనర్, యూనియన్ బ్యాంక్ రీజనల్ కోఆర్డినేటర్ డి.శంకరరావును అడిగి తెలుసు కున్నారు.వ్యవసాయ రుణాలు, కౌలు రైతు కార్డులను కలిగిన వారికి విరివిగా రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ రుణాలు, అమూల్ పాల డైరీ, కిసాన్ లోన్స్, లాంగ్ టైం లోన్స్, షార్ట్ టర్మ్ లోన్స్, పరిశ్రమలకు సంబందించిన రుణాలు, చిన్న తరహా పరిశ్రమలకు రుణాలు, డ్వాక్రా రుణాలు, వ్యక్తిగత రుణాలు వివరాలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాలకు సంబంధించి అన్నీ రుణాలు తప్పనిసరిగా ఇవ్వాలని ప్రజలకు కొన్ని బ్యాంకులు రుణాలు ఇవ్వడం లేదని, కేంద్ర ప్రభుత్వ రుణాలు, రాష్ట్ర ప్రభుత్వ రుణాలు అన్ని బ్యాంకులు ఇవ్వాలని సూచించారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి మురళి, డి ఆర్ డి ఏ పి.డి బాలు నాయక్, పశుసంవర్ధక శాఖ ఏ.డి కాంతారావు, జిల్లా పరిశ్రమ శాఖ అధికారి పి వెంకటేశ్వరరావు, నవోదయం నోడల్ అధికారి సంజీవరావు, పాల్గొన్నారు.

సౌకర్యాలు కల్పించకుండా ఫ్రూట్ మార్కెట్‌ను తరలించొద్దు

- దాచేపల్లి తోపుడుబండ్ల కార్మికుల సంఘం
- ప్రభుత్వం వెనక్కు తగ్గకపోతే ఉద్యమిస్తాం

ప్రజాశక్తి - దాచేపల్లి : ఎటువంటి సౌకర్యాలు కల్పించకుండా ఫ్రూట్ మార్కెట్‌ను దుర్గంధం వెదజల్లే నాగులేరు పక్కకు తరలించొద్దని దాచేపల్లి తోపుడు బండ్ల కార్మికులు (సిఐటియు) అన్నారు. స్థానికగా శుక్రవారం సమావేశం నిర్వహించారు. దాచేపల్లి బస్టాండ్ లో కనీసం మరుగుదొడ్డి కూడా లేదని బస్సు దిగిన ప్రయాణికులు అందరూ కూడా నాగులేరు పక్కనే మూత్ర విసర్జన చేస్తారని, మల విసర్జన నిమిత్తం వచ్చే వారు ఉంటారని అన్నారు. ఇటువంటి అపరిశుభ్రమైన దుర్గంధం వెదజల్లే ప్రదేశంలో రోజుకి 14 గంటలు కార్మికులు నించోని వ్యాపారం చేస్తే వారి ఆరోగ్యాలు దెబ్బ తింటుందని అన్నారు. కొనుగోలు చేసేందుకు ప్రజలు కూడా రారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గి పూర్తి సౌకర్యాలు కల్పించిన తర్వాతే తరలించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వచ్చే మంగళవారం నుండి మండలంలో ఎక్కడా పండ్ల వ్యాపారం జరగ కుండా బంద్ ప్రకటించి నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా మస్తాన్ మరియు కొప్పుల కృష్ణయ్యను ఎన్నుకున్నారు.

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఐ.పి. నెం. 61/2023

బిట్వీన్ :
ముక్కపాటి మల్లిఖార్జునరావు తండ్రి : వెంకయ్య, 38 సంIIలు, ఆర్/ఓ గరికపాడు (పోస్ట్), బొల్లాపల్లి (మండలం), పల్నాడుజిల్లా .... పిటీషనర్
వర్సెస్
రెస్పాండెంట్లు :
1) పోట్ల సాంబశివరావు తండ్రి : వెంకటేశ్వర్లు, 41 సంIIలు, ఆర్/ఓ ముటుకూరు పోస్ట్, దుర్గి మండలం, పల్నాడుజిల్లా.
2. కొండ్రు కోటేశ్వరరావు తండ్రి యల్లయ్య, 50 సంIIలు, ఆర్/ఒ నరమాలపాడు పోస్ట్, కారంపూడి మండలం, పల్నాడుజిల్లా.
3. యడ్లపల్లి వెంకయ్య, తండ్రి హనుమయ్య, 50 సంIIలు, ఆర్/ఓ ఇరికెపల్లి గ్రామం, నడికుడి పోస్టు, దాచేపల్లి మండలం, పల్నాడుజిల్లా.
4. వెన్నపూసల రాంబాబు, తండ్రి : రామయ్య, 44 సంIIలు, ఆర్/ఒ పేటసన్నిగండ్ల పోస్టు, కారంపూడి మండలం, పల్నాడుజిల్లా.
5. బొలినీడి శివరంగారావు, తండ్రి : అనంతరామయ్య, 43 సంIIలు, ఆర్/ఒ వెపకంపల్లి పోస్ట్, కారంపూడి మండలం, పల్నాడుజిల్లా.
6. అఫిషియల్ రిసీవర్, గుంటూరు జిల్లా న్యాయవాది సముదాయం, గుంటూరు టౌన్, గుంటూరు పోస్ట్, గుంటూరుజిల్లా .... రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంటుగా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్లపైన ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ఐ.పి.దావాలో చూపబడిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఉన్న యెడల శ్రీ కోర్టువారి యెదుట ది. 22-12-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 22-12-2023

చంద్ర ఆంజనేయులు,
చంద్ర రాజేశ్వరరావు,
దేసు పవన్‌కుమార్,
పిటీషనర్స్ తరఫు అడ్వకేట్లు, నరసరావుపేట.

నాల్గో వార్డులో ప్రచారం నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-మంగళగిరి

నియోజవర్గంలో ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 16వ తేదీ నుండి 19 తేదీ వరకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సిపిఎం మంగళగిరి నియోజకవర్గం సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే రిలే నిరాహార దీక్షల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని నాలుగో వార్డులో ప్రచారం నిర్వహించి, కరపత్రాలు పం పిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ ఎస్ చంగయ్య మాట్లాడుతూ కొండ ప్రాంతంలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేదలం దరికీ ఇళ్ల పట్టాలు ఇవ్వాలని జరిగే ఈ ఆందోళన లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలాజీ, పట్టణ నాయకులు ఎస్ గణేష్, స్థానిక నాయకులు ఆర్ వేణు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఓబీసీ ఛైర్మన్ల నియామకం

ప్రజాశక్తి-మంగళగిరి

విజయవాడ పీసీసీ కార్యాలయంలో శుక్రవారం మంగళగిరి నియోజకవర్గంలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల మండలాలకు చెందిన పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఛైర్మన్లను నియమిస్తూ ఆ పార్టీ ఏపీసీసీ ఓబీసీ రాష్ట్ర ఛైర్మన్ మూల వెంకట్రావు పలువురు నాయకులకు నియామకపు పత్రాలు అందజేశారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ ఓబీసీ ఛైర్మన్ గా పట్టణానికి చెందిన దామర్ల వీరప్రసాద్, మండల ఓబీసీ ఛైర్మన్ ఆత్మకూరుకి చెందిన తాతామహేశ్వరరావు, తాడేపల్లి పట్టణ ఓబీసీ ఛైర్మన్ పట్టణానికి చెందిన లోడిగిల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల ఓబీసీ ఛైర్మన్ పసుపులేటి నాగయ్య, జిల్లా ఓబీసీ కార్యదర్శి కాజా కి చెందిన మోద్దురి శ్రీనివాసరావులు నియమితులయ్యారు.

తక్షణమే పంట నష్టపరిహారమివ్వండి

ప్రజాశక్తి-తాడేపల్లి

రైతు సంఘం తాడేపల్లి డివిజన్ కమిటీ సమావేశం శుక్రవారం తాడేపల్లిలో జరిగింది. ఈ సమావేశానికి మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పంట పొలాలకు ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించడం ఎత్తేయాలని, రైతులకు రుణమాఫీ చేయా లని, పంటలు నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్టపరిహారం అందజేయాలన్నారు. అలాగే, పంటల బీమా పథకం అమలు చేయాలని, రబీలో సీజనల్ విత్త నాలు ఉచితంగా అందించాలని, ఉండవల్లి పంపింగ్ స్కీంకు విద్యుత్ పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు దొంతిరెడ్డి వెంకట రెడ్డి , కాజా వెంకటేశ్వరరావు, బి. శివారెడ్డి, వీరాస్వామి, ఎస్కె మీర్‌సాహెబ్, టి. బక్కిరెడ్డి, పి.లక్ష్మణరావ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - చేబ్రోలు

ఓటర్ల నమోదు, ఓటర్ల మార్పులు చేర్పులను గ్రామ సచివాలయాల్లో బిఎల్వోల దగ్గర లేదా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తహశీల్దార్ కె వి గోపాల కృష్ణ తెలిపారు. స్వీప్ ప్రోగ్రాం ద్వారా శుక్రవారం సెయింట్ మేరీస్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈవోపి ఆర్, ఆర్ డి జి. శ్రీనివాసరావు, మండల విద్యాశాఖాధికారులు ఎవి హెచ్ ప్రసాద్ ఆర్.సుబ్బారావు మాట్లాడారు.

బిఎల్ఓలతో సమీక్ష

మండలంలోని నారాకోడూరు వడ్లమూడి గ్రామ సచివాలయాలను సందర్శించి బిఎల్ఓలతో సమీక్ష నిర్వహించినట్లు తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ చెప్పారు. నారాకోడూరు, వీరనాయకునిపాలెం,వడ్లమూడి గ్రామాల్లో దాదాపు 136 ఓట్లు తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆన్‌లైన్ వచ్చిన అర్జీ మేరకు ఆయా గ్రామాలను సందర్శించి బిఎల్ఓ స్థాయిలో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. అర్జీదారులు కోరిన ఓట్లు తొలగింపు సరైనదే అయితే సర్వే జరిపి వాస్త వాలను ధ్రువీకరించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు కోరిన సమాచారం తప్పుగా ఉంటే అలాంటి అర్జీదారులపై క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజి చిరంజీవిని కలిసిన ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జిగా నూత నంగా ఎన్నికైన ఆప్కో ఛైర్మన్, చేనేత విభాగం రాష్ట్ర అధ్య క్షుడు గంజీ చిరం జీవిని మర్యాధ పూర్వ కంగా శుక్రవారం కలి సిన ఇంద్రకీలాద్రి ప్రత్యేక ఆహ్వాన సభ్యుడు జెక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆనం నరేంద్రరెడ్డి ఆయనకు అభినందనలు తెలిపారు.

ఓబీసీ ఛైర్మన్‌గా శ్రీనివాసరావు నియామకం

ప్రజాశక్తి-తాడేపల్లి

కాంగ్రెస్ పార్టీ మండల ఓబిసి ఛైర్మన్‌గా ఎల్. శ్రీనివాసరావు నియమితులయ్యారు. మండలపరిధిలోని పోలకంపాడుకు చెం దిన శ్రీనివాసరావు నియామకంపై పలువురు అభినందనలు తెలిపారు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టు : నరసరావుపేట
ఐ.పి. నెం. 69/2023

బిట్వీన్ :
షేక్ ఇబ్రహీం తండ్రి ఈసుబు, 34 సం॥లు, డోర్ నెం. 21-185, పెద్ద మసీదు బజారు, వినుకొండ టౌన్, పల్నాడుజిల్లా .... పిటీషనర్

వర్సెస్

రెస్పాండెంట్లు :
1) షేక్ హుస్సేన్‌బీ, భర్త : అల్లాభక్షు, 49 సం॥లు, డోర్ నెం. 17-39, కోటనాలస బజారు, వినుకొండ టౌన్, వినుకొండ మున్సిపాలిటీ, పల్నాడుజిల్లా.
2) షేక్ ఖాసిం, తండ్రి చాంద్ సాహెబ్, 58 సం॥లు, డోర్ నెం. 1-16, రామాలయం గుడి దగ్గర, చీకటీగల పాలెం గ్రామం, వినుకొండ మండలం, పల్నాడుజిల్లా.
3) షేక్ హాజి, తండ్రి :మస్తాన్‌వలి, 37 సం॥లు, డోర్ నెం. 21-186, ఉర్దూ స్కూల్ వెనుక వైపు, పెద్ద మసీదు బజారు, వినుకొండ టౌన్, మున్సిపాలిటీ, పల్నాడుజిల్లా.
4) షేక్ మిన్నెకల్లు కరీమ్‌బాషా తండ్రి :సైదా, 33 సం॥లు, డోర్ నెం. 6-10, రాణా హుస్సేన్ బజారు, వినుకొండ టౌన్, వినుకొండ మున్సిపాలిటీ, పల్నాడుజిల్లా. .... రెస్పాండెంట్లు

సదరు పై నెంబరు పిటీషనర్ తనను ఇన్‌సాల్వెంట్‌గా ప్రకటించమని ఇందలి రెస్పాండెంట్ల పైన ఐ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఐ.పి.లో ఏమైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ఐ.పి. దావాలో చూపబడిన రెస్పాండెంట్లు కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా వున్నయెడల శ్రీ కోర్టువారి యెదుట ది. 20-12-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టు వారి యెదుట స్వయంగా గానీ, లేక న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టువారి అనుమతితో)

వాయిదాతేది : 20-12-2023

ఇట్లు
బి.రామమోహన్‌రావు,
సిహెచ్.రాజేశ్వరరావు,
డి.పవన్‌కుమార్,
పిటీషనర్ తరపు న్యాయవాదులు,
నరసరావుపేట.

ఇప్పటంలో వరి పంటకోత ప్రయోగాలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఖరీఫ్ సీజన్ నందు డాక్టర్ వైయస్సార్ ఉచిత పంటల బీమా పథకం (ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన) క్రింద వరి కోత పంట ప్రయోగాలు కార్యక్రమం ఎంటిఎంసీ పరిధిలోని ఇప్పటం గ్రామంలో శుక్రవారం వ్యవసాయ అధికారులు నిర్వహించారు. ఈ 1,2 ప్రయోగాలను డిప్యూటీ డైరెక్టర్ కే సౌజన్య పర్యవేక్షించారు. ఒక్కో ఎకరాకు 35 బస్తాలు దిగుబడి నమోదైనట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ కే సౌజన్య మాట్లాడుతూ గ్రామం ఒక యూనిట్ గా వరి పంటకు ఇవ్వడం గ్రామంలో 4 పంట కోత ప్రయోగాలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. కోట ప్రయోగాలలో వచ్చిన సరాసరి దిగుబడిని బట్టి గ్రామంలోని రైతులకు పంటల బీమా వర్తిస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం రైతులకు అందించే పంటల బీమాకు, రైతు ఎవరికి ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. అదేవిధంగా ప్రభుత్వమే రైతుల తరఫున బీమా చెల్లిస్తుందని తెలిపారు. ఈ సీజన్లో పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతుకు ఈ బీమా వర్తిస్తుందని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఉప గణాంక అధికారి ఎస్ శేషుబాబు, వ్యవసాయ విస్తరణ అధికారి వెంకయ్య, ఓరియంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు, గ్రామ వ్యవసాయ సహాయకులు యశ్వంత్, సాయి పాల్గొన్నారు.

పంట నష్టాన్ని నమోదు చేయించుకోండి

ప్రజాశక్తి మంగళగిరి రూరల్

మిచాంగ్ తుఫాను ప్రభావంతో మంగళగిరి,తాడేపల్లి మండలాల్లో పంట నష్టపోయిన రైతులు వారి పరిధిలోని రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సంప్రదించి నష్టం వివరాలను తెలియజేయాలని మంగళగిరి వ్యవసాయ సహాయ సంచాలకులు గాయం శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. నగరంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, తుఫాను వలన జరిగిన పంట దిగుబడి నష్టం 33 శాతం కన్నా అధికంగా ఉంటే ప్రభుత్వం పెట్టుబడి సాయం క్రింద పరిహారం చెల్లిస్తుందని చెప్పారు. ఈ నెల 18 లోపు పంట నష్టం నమోదు ప్రక్రియ పూర్తవుతుందని 18 నుంచి 22 వరకు నష్టపోయిన రైతులు జాబితా ఆర్ బి కె కేంద్రాల్లో,గ్రామ సచివాలయాల్లో బహిరంగంగా ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు వెల్లలూరు విద్యార్థులు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక నిమిత్తం ఈ నెల 11 నుండి 13 వరకు విజయనగరంలో జరిగిన స్కూల్ గేమ్స్ పోటీల్లో వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రమేష్ తెలిపారు. వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినిలు 44 కేజీల విభాగంలో పి.మానసకు సిల్వర్ మెడల్, 46 కేజీల విభాగంలో పీ కీర్తి కు కాంస్య మెడల్, 57 కేజీల విభాగంలో కె.జీవిత కు సిల్వర్ మెడల్, 70 కేజీల విభాగంలో పి శిరీషకు సిల్వర్ మెడల్ 70 కేజీల విభాగంలో వై.శ్రావణి బంగారు పతకం సాధించినట్లు చెప్పారు.

సిపిఎం అభిమాని భూషణం కన్నుమూత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

నిడమర్రులో సిపిఎం సాను భూతిపరుడు ప్రత్తిపాటి భూషణం (59) అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం భూషణం భౌతికకాయాన్ని సందర్శించి సిపిఎం రాజధాని విజన్ కార్యదర్శి ఎం రవి, డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. భాగ్యరాజు, నాయకులు గైరబోయిన నాగేశ్వరరావు కట్టె పోగు ప్రకాశరావు, కె.వెంకటేశ్వర్లు, కుంపటి వీరయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యక్రమాల్లో భూషణం చురుగ్గా పాల్గొనేవారని నాయకులు అన్నారు.

మాట్లాడుతున్న అమరా సుబ్బారావు

చిర్రావూరులో జనసేన - టిడిపి ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని చిర్రావూరులో టిడిపి - జనసేన పార్టీల గ్రామ అధ్యక్షులువీరిశెట్టి శ్రీనివాసరావు,అంకం కాలి కృష్ణ, ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన పార్టీల తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, సామల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి, జనసేన నాయకులు మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు టీడీపీ జనసేన పార్టీలు గ్రామ స్థాయి నుండికలిసి ముందుకు వెళ్లాలని పిలుపు నిచ్చారు. చిర్రావూరులో టిడిపి-జనసేన ఉమ్మడి కార్యాచరణతో చిర్రావూరులో అత్యధిక ఓట్లు మెజారిటీతో ఉమ్మడి అభ్యర్థిని గెలుపించు కోవాలని పిలుపు నిచ్చారు. గ్రామంలో సమస్యలపై, ఇరు పార్టీలు కలిసికట్టుగా ఎలా పోరాడాలి అనే కార్యాచరణ పై చర్చించారు. కార్యక్రమంలో టీడీపి తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోల్లి శేషు,జనసేన తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి శీర్ల లాల్ చంద్, తాడేపల్లి మండల తెలుగు మహిళా అధ్యక్షురాలు బొర్రా కష్ణ వందన, మంగళగిరి నియోజకవర్గ టీడీపి బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లిబొయిన శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

కుంచనపల్లి, వడ్డేశ్వరం, కొలనుకొండ, గుండె మడ, ఇప్పటం గ్రామాలలో కేఎల్ యు రోడ్డులోని లైన్స్ మార్పు నిమిత్తం, శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ మంగళగిరి డిప్యూటీ ఎగిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన డిఐ ఖాసిం

ప్రజాశకి-మేడికొండూరు

మండలంలోని తురకపాలెం గ్రామంలో మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎం.డి.ఖాసిం శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పాఠశాలలోని జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకం ఆహార పదార్థాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్.లక్ష్మీజ్వాల, అజీజ్, అయేషా, జాస్మిన్ పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన ఎమ్మెల్యే శ్రీదేవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శుక్రవారం టిడిపిలో చేరారు. ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు శ్రీదేవి, ఆమె భర్త కమ్మిలి శ్రీధర్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. గత ఆరు నెలలుగా ఆమె టిడిపిలోని కొనసాగుతున్నా అధికారికంగా తన అనుచరులతో భారీ ర్యాలీతో మంగళగిరి టిడిపి కార్యాలయానికి చేరుకున్నారు. 500 మందితో కలిసి టిడిపిలో చేరినట్టు శ్రీదేవి తెలిపారు.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన శ్రీదేవి

కార్యక్రమంలో వారి ఇరువురు కుమార్తెలు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో ఎదో ఒక స్థానం నుంచి ఆమె టిక్కెట్ ఆశిస్తున్నారు.

కేన్సర్ చికిత్సలకు ఆరోగ్యశ్రీ

వైద్యాధికారులతో సూపరింటెండెంట్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి నాట్కోలో ఆరోగ్యశ్రీని పటిష్టపరిచేందుకు ప్రత్యేకంగా ఎంపానల్మెంట్ చేస్తున్నట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ చెప్పారు. ప్రభుత్వ నాట్కో నిర్వహణ పై అంతర్గత కమిటి చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ నియమితులయ్యారు. శుక్రవారం ప్రభుత్వ నాట్కో భవనం సెమినార్ హాలులో క్యాన్సర్ వైద్య నిపుణులు, సిబ్బందితో సమీక్ష చేసారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కేన్సర్ చికిత్సలకు ఆరోగ్యశ్రీని మరింతగా అమలు పర్చడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇదేక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నాట్కోలో ఈ హెచ్ యస్ (ఎంప్లాయిమెంట్ హెల్త్ స్కీం) ను అమలు చేయడం కోసం వారికి ప్రత్యేక గదులను కేటాయించాలని ఆదేశించారు. ఆసుపత్రి లోని వైద్యులు, వైద్య సిబ్బంది తో పాటు ఇతర ఉద్యోగులు కూడా ఈ వార్డులను కేటాయించడం జరుగుతుందన్నారు. పార్లమెంటు సభ్యుల ఫండ్స్ నుంచి నిధులను తీసుకుని వచ్చేందుకు వై అశోక్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారని, అల్ట్రా సౌండ్ మిషన్ , ఎక్స్ రే, మెమోగ్రఫీ, సిటీ స్కాన్, పర్యవేక్షణ కు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను నియమించాలని నిర్ణయించుకున్నట్లు ఆయన చెప్పారు. క్యాన్సర్ పై పరిశోధన చెయ్యాలని దానికి సరైన ప్రణాళికలను రూపొందించి ప్రతిపాదనలను వై యస్ ఆర్ హెల్త్ యూనివర్సిటీ రీసెర్చ్ విభాగానికి పంపించాలని ఆయన ఆదేశించారు. ప్రభుత్వ నాట్కో కేంద్రాన్ని పర్యవేక్షించేందుకు వారంలో ఒకరోజు సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సర్జన్ ఆర్ యమ ఓ డాక్టర్ సతీష్ కుమార్, డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ డాక్టర్ ఝాన్సీ, డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ శివరామకష్ణ, డాక్టర్ పోతిరెడ్డి వెంకట రెడ్డి, సమన్వయకర్త వై అశోక్ కుమార్ పాల్గొన్నారు.

చలపతి అధ్యాపకుడికి డాక్టరేట్

ప్రజాశక్తి-గుంటూరు : లాంలోని చలపతి ఫార్మసీ కాలేజి అధ్యాపకులు గొల్లపల్లి నాగరాజుకు రాజస్థాన్, ఉదయ్‌పూర్‌లోని ఫసిఫిక్ అకాడమీ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చి యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫెసర్ రామారావు, డాక్టర్ రితీష్ సంయుక్త ఆధ్వర్యంలో 'అనలైటికల్ మెథడ్ డెవలప్‌మెంట్ అండ్ వ్యాలిడేషన్ ఆఫ్ సమ్ యాంటీవైరల్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్' అనే అంశంపై చేసిన పరిశోధనకుగాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నాగరాజుకు చలపతి విద్యా సంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు అభినందనలు తెలిపారు.

నాగరాజును అభినందిస్తున్న ప్రిన్సిపాల్ తదితరులు

చిప్స్‌లో ఘనంగా క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఈనెల 11 నుండి నిర్వహించిన చిప్స్ స్పోర్ట్స్ ఫెస్ట్ శుక్రవారం ముగిసింది. వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, ఉమెన్ క్రికెట్ విభాగాల్లో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రంలోని 15 ఫార్మసీ కాలేజిల నుండి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ స్థానం చిప్స్ కాలేజి, ద్వితీయ స్థానం ఏఎం రెడ్డి కాలేజి నిలిచాయి. ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాసరావు, చిప్స్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా కొల్లా శ్రీనివాస్, విద్యాధర మాట్లాడుతూ విద్యార్థులకు ఆటలు ఎంతో ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగిస్తాయని, మానసిక ధైర్యాన్ని ఇస్తాయని చెప్పారు.

బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపాల్స్

ఉద్యోగుల గ్రీవెన్స్‌కు 33 ఫిర్యాదులు

ప్రజాశక్తి-గుంటూరు :ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల మూడవ శుక్రవారం జరిగే స్పందన కార్యక్రమంలో అందిన ఫిర్యాదులను మనసు పెట్టి పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి జిల్లా అధికారులను కోరారు. శుక్రవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజ కుమారి, డీఆర్ఓ కే.చంద్ర శేఖర రావుతో కలసి ప్రభుత్వ , అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల నుండి 33 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఇప్పటి వరకూ 83 ఫిర్యాదులు అందాయని, వాటిల్లో 77 ఫిర్యాదులు పరిష్కరించినట్లు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న వాటినీ వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జేసీ, తదితరులు

మున్సిపల్ టీచర్ల సమస్యలపై యుటిఎఫ్ ధర్నా

మున్సిపల్ టీచర్ల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టరేట్‌ల వద్ద యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వ హించారు.

ప్రజాశక్తి-గుంటూరు : గుంటూరు ధర్నాలో సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలను, పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ప్రమోషన్లు, బదిలీలు నిర్వహించాలని కోరారు. మెడికల్ బిల్లులు, పి.ఎఫ్ సమస్యలు పరిష్కరించాలన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఏఎన్.కుసుమ కుమారి, జిల్లా గౌరవాధ్యక్షులు పి.వి.శ్రీనివాస్, జిల్లా సహాధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు, ఏఎల్.శివపార్వతి, జిల్లా కోశాధికారి యండి.దౌలా, జిల్లా కార్యదర్శులు కె.సాంబశివరావు, జి.వెంకటేశ్వరరావు, యం.గోవిందు, యం.కోటిరెడ్డి, ప్రభుజీ, ప్రేమ్ కుమార్, ధనలక్ష్మి, ఆంజనేయులు, శ్రీనివాసరావు, యురాజశేఖర్ పాల్గొన్నారు.

గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో మాట్లాడుతున్న కళాధర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : నరసరావుపేట కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పి ప్రేమ్ కుమార్, జి విజయ సారధి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు వెంటనే బదిలీలు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏడాది జూన్ లో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీసులు మున్సిపల్ యాజమాన్యం నుండి పాఠశాల విద్యాశాఖ పర్యవేక్షణలోకి వచ్చాయని యుటిఎఫ్ నిరంతర ప్రాతినిధ్య పోరాటాల ఫలితంగానే మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు డిప్యూటీ డీఈవో అధికారాలు వేతనాల మ్యాపింగ్ ఇతర సమస్యలు పరిష్కారమయ్యా యని గుర్తు చేశారు మున్సిపల్ ఉపాధ్యాయుల మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులను పంపే అధికారం మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు సంఖ్య లేదని వెంటనే ఖాళీలను భర్తీ చేయాలని కోరారు కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం మోహనరావు, జిల్లా గౌరవ అధక్షులు కె. శ్రీనివాసరెడ్డి, నరసరావుపేట మున్సిపల్ శాఖ బాధ్యులు ఓ కోటేశ్వరరావు,కె.వెంకటేశ్వరరావు, జి ఆంజనేయులు, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

నరసరావుపేట కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న ప్రేమ్‌కుమార్ తదితరులు

గుంటూరు, నరసరావుపేట ధర్నాల్లో తొలుత పిడిఎఫ్ ఎమ్మెల్సీ షేక్.సాబ్జి మృతికి యుటిఎఫ్ నాయకులు సంతాపం తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ప్రపంచ ఔషధశాలగా భారత్

ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ విలియమ్ క్యారే

ప్రజాశక్తి-గుంటూరు

దేశంలో ఫార్మారంగం శరవేగంగా అభివృద్ధి చెందటంతో పాటు ప్రపంచ దేశాలకు భారతదేశం ఔషధశాలగా పేరొందుతోందని ఏపీ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ ఎమ్ విలియమ్ క్యారే అన్నారు. వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో 'అడ్వాన్స్డ్ ప్రాక్టీసెస్ అండ్ ఇన్నోవేషన్స్ ఇన్ గ్లోబల్ హెల్త్‌కేర్' అనే అంశంపై మూడు రోజులపాటు జరిగే అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విలియమ్ క్యారే మాట్లాడుతూ కొత్త ఔషధాల అభివృద్ధి, ఉత్పత్తికి నెలవైన ఫార్మా రంగంలో అవకాశాలకు కొదవలేదన్నారు. రోగులకు మందులు అందించడం దగ్గరనుండి ఔషధాల పరిశోధన వరకూ విద్యార్థులు అనేక ఉద్యోగ అవకాశాలు అందుకోవచ్చన్నారు. కోవిడ్ అనంతరం ఫార్మారంగం ప్రాధాన్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్‌లో ఫార్మారంగం విస్తరణ, కొత్త ప్రాజెక్టుల కారణంగా ఉపాధి మార్గాలు మరింత విస్తృతమవుతాయన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి సరికొత్త టెక్నాలజీలను ఫార్మసీ రంగంలో వినియోగించి సరికొత్త ఆవిష్కరణలను రూపొందించవచ్చునన్నారు. ఔషధ వినియోగాన్ని మెరుగుపరిచి మందుల లోపాలను తగ్గించటం ద్వారా రోగుల భద్రతను కాపాడటంలో ఫార్మాసిస్టుల కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. రోగి ఒక ఔషధాన్ని తీసుకున్నప్పుడు అతనికి ఏ విధంగా కూడా హాని కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఫార్మాసిస్టు లపై ఉందన్నారు. కార్యక్రమంలో యూఎస్ఏలోని థింక్ రోమన్ వెంచర్స్, అవెండా ఇన్నోవేషన్స్ చైర్మన్, ఎండీ, డీఎమ్ఐ, ప్రెసిడెంట్ డాక్టర్ అశ్విని ధార్ ప్రసంగించారు. సదస్సుకు వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.కార్యక్రమంలో యూఎస్ఏలోని యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ప్రొఫెసర్ ఎమ్.చంద్రశేఖర్, యూనివర్సిటీ ఆఫ్ ఫిండ్లే ఫార్మసీ డీన్ ఆఫ్ ఎక్స్టర్నల్ అఫైర్స్ డాక్టర్ టాన్య ఏ.డాటర్‌మన్, విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విలియం క్యారే

ప్రముఖ రచయిత సోమేపల్లికి ఘన నివాళులు

సాహితీరంగంలో సేవలను గుర్తు చేసుకున్న ప్రముఖులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో గురువారం రాత్రి మృతి చెందిన ప్రముఖ కవి, సాహితీవేత్త, ఆంధ్ర ప్రదేశ్ రచయితల సంఘం, గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య భౌతిక దేహాన్ని శుక్రవారం పలువురు ప్రముఖులు సందర్శించి ఘన నివాళి అర్పించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల కవులు, రచయితలు, వివిధ సాహితీ కళ సంఘాల ప్రతినిధులు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించారు. తెలుగు సాహితీరంగంలో తొమ్మిది కవితా సంపుటాలు వెలువరించి నానీల చిన్నాన్నగా గుర్తింపు పొందిన సోమేపల్లి లేని లోటు ఎవరు పూడ్చలేనిదని పలువురు కొనియాడారు. ప్రభుత్వ అధికారిగా పలు బాధ్యతలు వహిస్తూ ప్రజలతో మమేకమవడంతోపాటు, రాష్ట్ర. జిల్లా రచయిత సంఘాల స్థాపనలో అశేష కృషి సోమేపల్లి సేవలు అపూర్వమని పలువురు కొనియాడారు. శుక్రవారం ఆయన భౌతిక దేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో జిల్లా జాయింట్ కలెక్టర్ జి రాజకుమారి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర రావు, గిరిజన సంక్షేమ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మార్వోలు, ఆర్డీవోలు, ఇతర ప్రభుత్వ అధికారులు, విజ్ఞాన్ విద్యాసంస్థల చైర్మన్ లావు రత్తయ్య, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, జాతీయ అభ్యుదయ రచయిత సంఘం అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, రాష్ట్ర విరసం కార్యదర్శి వల్లూరి శివప్రసాద్, ప్రముఖ రచయితలు శ్రీకంఠ స్ఫూర్తి, బీరం సుందర్రావు, లలితానంద ప్రసాద్, సిహెచ్ శర్మ, డాక్టర్ పి వి సుబ్బారావు, డాక్టర్ వెలువోలు నాగరాజ్య లక్ష్మి, బివి శివప్రసాద్, డాక్టర్ ఎం లలిత కుమారి, సయ్యద్ జానీ భాష, షేక్ బషీర్ ఉన్నీసాబేగం, తాటికోల పద్మావతి, షేక్ కాసింబి, కొణతం నాగేశ్వరరావు, అనిల్ కుమార్ తదితరులు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలపాక ప్రకాష్, జిల్లా కార్యదర్శి ఎస్ఎం సుభాని, కోశాధికారి నానా, బొమ్ము ఉమా మహేశ్వర రెడ్డి వివిధ రచయిత సంఘాల సభ్యులు సోమేపల్లి వెంకట సుబ్బయ్య స్మృతు లను , సేవలను గుర్తు చేసుకున్నారు.

నివాళులర్పిస్తున్న జెసి రాజకుమారి తదితరులు

సోమేపల్లి మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి-గుంటూరు :ప్రముఖ అభ్యుదయ కవి, విశ్రాంతి రెవెన్యూ అధికారి సోమేపల్లి వెంకట సుబ్బయ్య మతికి సిపియం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. స్థానిక విజయ పురి కాలనీలోని ఆయన నివాసంలో వెంకట సుబ్బయ్య భౌతిక దేహాన్ని సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, నగర కార్యదర్శి కె.నళినీకాంత్, నాయకులు బైరగాని శ్రీనివాసరావు, కాకుమాను నాగేశ్వరరావు సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాశం రామారావు మాట్లాడుతూ వెంకటసుబ్బయ్య గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎంతో నిజాయితీతో సేవలందించారన్నారు. రైతు కుటుంబంలో జన్మించి పేదలు, రైతుల సమస్యలపై అనేక కవితలు, రచనలు చేశారని, గుంటూరు రచయిత సంఘాన్ని నిర్మించి అనేక మంది కవులు కళాకారులను ఒక వేదికపైకి తెచ్చారన్నారు. సామాజిక స్పృహతో రచనలు చేశారని, సమాజ అభ్యున్నతికి ఆయన రచనలు ఉపయోగపడ్డాయన్నారు. ఆయన మతి సమాజానికి తీరని లోటన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

నివాళులర్పిస్తు పాశం రామారావు, ఎం ఉపేంద్ర తదితరులు